page 29_01 page 29.qxd 28-03-2026 PM 10:33 Page 1


# కర్నూలు | నంద్యాల వార్త

29 మార్చి 2026 ఆదివారం పేజీలు 4


## జిల్లాలో జీరో వేస్ట్ ఇనిస్టిట్యూషన్స్‌కు శ్రీకారం

**– 40 రోజుల్లో చెత్త రహిత సంస్థల లక్ష్యం**
**– జిల్లా కలెక్టర్ జి రాజకుమారి**

**నంద్యాల, మార్చి 28, ప్రభాతవార్త ప్రతినిధిః**
రాష్ట్ర ముఖ్యమంత్రి అదేశాల మేరకు నంద్యాల జిల్లాలో జీరో వేస్ట్ ఇనిస్టిట్యూషన్స్ (చెత్త రహిత సంస్థలు) కార్యక్రమాన్ని సమగ్రంగా అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి తెలిపారు. శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని దేవనగర్‌లో జీరో వేస్ట్ ఇనిస్టిట్యూషన్స్ థీమ్ నిర్వహించి అవగాహన ర్యాలీ కలెక్టర్ ప్రారంభించారు. పురపాలక ప్రాథమిక పాఠశాల వరకు సాగిన ఈ ర్యాలీలో కలెక్టర్ స్వయంగా పాల్గొని పరిశుభ్రత ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కంపోస్టు పిట్‌ను ప్రారంభించి దాని నిర్వహణపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమం ద్వారా జిల్లాలోని అన్ని ప్రభుత్వ సంస్థల్లో చెత్త నిర్వహణను శాస్త్రీయంగా క్రమబద్ధంగా అముల చేయనున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని 1363 ప్రభుత్వ పాఠశాలలు, 1663 అంగన్‌వాడీ కేంద్రాలు, 153 సంక్షేమ వసతి గృహాలతో సహా గ్రామస్థాయి నుండి జిల్లాస్థాయి వరకు ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను ఈ కార్యక్రమంలో చేర్చినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి సంస్థలో మూడు రకాల డస్ట్‌బిన్‌ల ద్వారా చెత్తను వేర్వేరుగా సేకరించడం జరుగుతుందన్నారు. తడిచెత్త కంపోస్టు పిట్‌లలో ఎరువుగా మార్చడం పొడి చెత్తను సురక్షితంగా మున్సిపాలిటి/పంచాయితీకి అప్పగించేలా చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ వివరించారు. పాఠశాలల్లో విద్యార్థులకు చెత్త విభజన ప్లాస్టిక్



వినియోగం తగ్గింపు ఇంటివద్ద కంపోస్టు విధానాలపై అవగాహన కల్పిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈకార్యక్రమం ద్వారా జిల్లాలోని ప్రభుత్వ సంస్థలు పరిశుభ్రంగా పర్యావరణ అనుకూలంగా మారడమే కాకుండా ప్రజల్లో కూడ బాధ్యతా యుతమైన చెత్త నిర్వహణపై అవగాహన పెరుగతుందని కలెక్టర ఆశాభావం వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్ శేషన్న, సంబంధిత అధికారులు ఈసమావేశంలో పాల్గొన్నారు.

## పగటి దొంగలు.. పక్కనే ఉన్నారు..!



**కర్నూలు మార్చి 28 ప్రభాతవార్త ప్రతినిధి :**
పూర్వకాలంలో దొంగలు, వారి పద్ధతులు ఇప్పటితో పోలిస్తే చాలా భిన్నంగా ఉండేవి. ముఖ్యంగా రాజుల కాలంలో మరియు ఆ తర్వాత కాలంలో వారు అనుసరించిన శైలి వేరేలా ఉండేది. అప్పట్లో దొంగలు శారీర కంగా చాలా దృఢంగా ఉండేవారు. వారు కత్తులు, గొడ్డళ్లు, కర్రలు మరియు కత్తులు వంటి సాంప్రదాయ ఆయుధాలను ఉపయోగించేవారు. రాత్రివేళల్లో గుర్తుపట్ట కుండా ఉండటానికి నల్లని బట్టలు ధరించేవారు. ప్రాచీన కాలంలో దొంగత నాన్ని కూడా ఒక కళగా (64 కళలలో ఒకటి) పరిగణించేవారు. దొంగతనానికి వెళ్లేముందు వారు ప్రత్యేకమైన శిక్షణ పొందే వారని, గోడలకు రంధ్రాలు చేయడం (కన్నం వేయడం) వంటి వాటిలో నైపుణ్యం కలిగి ఉండేవారని పురాణాలు చెబుతున్నాయి. ఒంటరిగా కంటే ఎక్కువగా గుంపులుగా (దొంగల ముఠాలు) ఉండేవారు. అడవుల గుండా వెళ్లే ప్రయాణికులను, వ్యాపారులను అడ్డగించి దోచుకోవడం అప్పట్లో ఎక్కువగా జరిగేది. వాల్మీకి మహర్షి కథలో చూసినట్లుగా, కొందరు దొంగలు కేవలం పొట్టకూటి కోసం లేదా కుటుంబ పోషణ కోసం దారిదోపిడీలు చేసేవారు. వారు బాటసారులను భయపెట్టి వారి వద్ద ఉన్న బంగారం, ధాన్యం లేదా విలువైన వస్తువులను తీసుకునేవారు. రాజుల కాలంలో దొంగతనం చేస్తే శిక్షలు చాలా కఠినంగా ఉండేవి. పట్టుబడితే అంగవైకల్యం చేయడం లేదా మరణశిక్ష విధించేవారు. ఆ కాలంలో భద్రత కోసం ప్రజలు తమ విలువైన వస్తువులను దేవాలయాల్లో లేదా భూమిలో పాతిపెట్టి దాచుకునేవారు. నేటి కాలంలో దొంగలు పాతకాలపు పద్ధతులను వదిలేసి, అత్యాధునిక సాంకేతికతను వాడుతూ చాలా తెలివిగా వ్యవహరిస్తున్నారు. నేటి దొంగల తీరుతెన్నులు చాలానే ఉన్నాయి. ఇప్పుడు దొంగలు ఇంట్లోకి రావాల్సిన అవసరం లేదు. ఫోన్ కాల్స్, మెసేజ్‌లు లేదా లింక్‌ల ద్వారా మీ బ్యాంక్ ఖాతాల నుంచి డబ్బును మాయం చేస్తున్నారు. నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టల్ ప్రకారం ఫిషింగ్, ఓటీపీ మోసాలు, యూపీఐ ఫ్రాడ్స్ వంటివి నేటి దొంగల ప్రధాన ఆయుధాలు. తాళాలను పగలగొట్టడానికి బదులు, ఆధునిక దొంగలు సిగ్నల్ జామర్లు, ఎలక్ట్రానిక్ లాక్ పిక్ గన్స్ వంటి పరికరాలను వాడుతున్నారు. ముఖ్యంగా ఖరీదైన కార్లను దొంగిలించడానికి "రిలే ఎటాక్" వంటి పద్ధతుల ద్వారా కీ లెస్ ఎంట్రీ సిగ్నల్స్‌ను హ్యాక్ చేస్తున్నారు. మీరు ఎక్కడికైనా విహారయాత్రకు వెళ్లినప్పుడు ఆ ఫోటోలను సోషల్ మీడియాలో పెట్టడం దొంగలకు అవకాశంగా మారుతోంది. ఇల్లు ఖాళీగా ఉందని నిర్ధారించుకోవడానికి వారు మీ సోషల్ మీడియా ఖాతాలను గమనిస్తుంటారు. పాతకాలంలా నల్లటి బట్టలు వేసుకోకుండా, నేటి దొంగలు డెలివరీ బాయ్స్ లాగా, సేల్స్ మెన్ లాగా లేదా టెక్నీషియన్ల లాగా మారువేషాల్లో వచ్చి రెక్కీ నిర్వహిస్తుంటారు. ఇప్పుడు దొంగలు కేవలం స్థానికంగానే ఉండటం లేదు.

● వివరాలు 2లో

## మమ్ముల్ని.. ఆపే దమ్ముందా..!

- నదిని తవ్వేస్తాం అడ్డుగోలుగా దోచేస్తాం..
- అధికారులకు కాసులు చెల్లించామన్న బరితెగింపుతో యధేచ్ఛగా ఇసుక రవాణా..
- భూగర్భజలాలు అడుగంటుతాయని తెలిసినా నోరుమెదపని అధికారులు
- ఇసుక తవ్వకాలపై వెలువెత్తుతున్న విమర్శలు

● వివరాలు 2లో



**కాసులకు కకుర్తిపడే అవినీతి అధికారుల తోడు - అధికార పార్టీ చోటా నాయకుల అండదండలు చూసుకొని ఎమ్మిగనూరు నియోజకవర్గం నందవరం మండలంలో ఇసుక స్మగ్లర్లు చేలరేగిపోతున్నారు. అక్రమ దందా అకాశాన్ని అంటుతోంది, తుంగభద్ర నది నుండి ఇసుక వందల కొద్ది ట్రాక్టర్లు నింపుకొని ప్రతిరోజు పట్టణ గ్రామాల్లోని వివిధ పరిశ్రమలకు తరలిస్తు లక్షలు గడిస్తున్నారు. ముందస్తుగా అవినీతి అధికారులతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం అక్రమ ఇసుక ట్రాక్టర్‌ను ఆపే సాహసం అధికారులు ఏవరు చేయడం లేదు. ముడుపులు తిరిగి ఇవ్వాల్సి వస్తోందన్న అలోచనతో ఇసుక స్మగ్లర్లకే వత్తాసు పలుకుతున్నారనే ప్రజల్లో కూటమి నాయకులపై అవినీతి అధికారులపై తీవ్ర విమర్శలున్నాయి.**

**నందవరం, మార్చి 28, ప్రభాతవార్తః**
గృహ అవసరాలకు ఏదైనా 5 లేక 10 ట్రాక్టర్లకు ఇసుక తీసుకుని వెళ్తితే ఏవరు పట్టించుకోరు. గృహ నిర్మానాలకు ప్రభుత్వం కల్పించిన వెసులుబాటును అందరు ప్రశంసిస్తారు. కానీ కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చేవిధంగా వ్యవస్థలను ఏలెత్తి చూపించేవిధంగా ఇసుక దోపిడి జరుగుతున్న తీరుతో మండలంలోని ప్రజలు నోరెళ్లపెడుతున్నారు.
**బరితెగింపుః** ఒక్కొక్క ట్రాక్టర్ యజమాని రోజుకు 10 నుంచి 15 ట్రిప్పులు ఇసుక తరలించుకునే విషయంలో ఒకరితో మరోకరు...



## కూటమిపాలనలో.. ముంచుకొస్తున్న..ఎన్నికలు..!

: ఎన్నికలకు సమయం ఆరు మాసాలు మాత్రమే గడువు
: పార్టీ క్యాడర్ కోసం పని చేస్తారా లేక వదిలేస్తారా
: ప్రతిపక్ష పార్టీలకు కూటమినేతల అవకాశం కల్పిస్తున్నారా

**స్థానిక సంస్థ ఎన్నికలు మరో ఆరు మాసాలలో నియమిస్తామని కూటమి పరిపాలన ముఖ్య నేతలు ఎన్నికలకు రాష్టంలో అన్ని అసెంబ్లీ స్థానాలలో జరగబోయే పురపాలక సంఘం, మున్సిపాలిటీలు, గ్రామ సర్పంచ్, ఎంపిటిసి, జడ్పిటిసి, ఎన్నికలకు ఆయా నియోజకవర్గాల ముఖ్య నేతలు ప్రజా ప్రతినిధులు సిద్ధంగా ఉండాలని కూటమి ఇచ్చిన పిలుపు అందరికీ తెలిసిందే అయితే గ్రామీణ పట్టణాలలో కూటమిపాలనలో రోజు రోజుకు వేడెక్కుతున్న రాజకీయంగా మారిందని చెప్పవచ్చు ప్రస్తుతం**

**ఆత్మకూరు మార్చి 28 ప్రభాతవార్త :**
నంద్యాల జిల్లాలోని కొన్ని నియోజకవర్గాలలో అసంతృప్తి రాజకీయాలు కొనసాగిస్తూ నమ్ముకున్న ప్రజాప్రతినిధికి వెన్నుపోటు రాజకీయాలు కొనసాగిస్తున్నారు ఈ నేపథం లోని ఒకరిపై ఒకరు కూటమి నేతలు విమర్శల రాజకీయాలు చేసుకుంటూ ప్రతిపక్ష పార్టీ నేతలకు రాజకీయంగా అవ కాశం కల్పించేందుకు కూటమి పాలకులే రహస్యంగా సమా వేశాలు నిర్వహించు కుంటు న్నారు మరో ఆరు నెలల్లో జరగబోయే పురపాలక సంఘం, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీటీసీ ఎన్నికలకు సిద్ధంగానే ఉన్నారా లేక ఒకరిపై ఒకరు విమర్శ ఆత్మకమైన సంఘటనలు చేసుకుంటూ ముందుకు వెళ్తారా లేక ప్రజల్లో ఉంటూ రాజకీయ వ్యూహం నిర్వ హించుకుంటారా అనే విషయం తెలియాల్సి ఉంది ప్రస్తుతం కూటమిపాలనలో జనసేన, బిజెపి, టిడిపి, పార్టీలతోపాటు వైసిపి, కాంగ్రెస్, పార్టీలతో ఇతర ప్రతిపక్ష పార్టీలు ఈ ఎన్నికలకు సిద్ధమవుతున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం జిల్లాలో ఓ నియోజకవర్గంలో నమ్ముకున్న ప్రజాప్రతినిధిని పక్కనపెట్టి కేవలం తమ స్వలాభాల కోసం రాజకీయాలకు కొనసాగిస్తున్న నాయకుల తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు కూటమిపాలనలో ప్రజలకు కావాల్సిన మోలిక సదుపాయాలు కల్పిస్తూ ముందుకెళ్తున్న నేపథ్యంలో నియోజకవర్గాలలో అధికార పార్టీలోనే ప్రతిపక్ష పార్టీల నేతలుగా వ్యవహరిస్తున్నారు వీటన్నిటిని తెలుసుకున్న ప్రతిపక్ష పార్టీ తమ క్యాడర్ కోసం రహస్యంగా రాజకీయ చర్చలు కొనసాగిస్తున్నట్లు సమాచారం ప్రస్తుతం ఆ నియోజకవర్గంలో నాయకుల పనితీరు ఎలా ఉంది అని రాష్ట్రస్థాయి సర్వే బృందాలు ఆ నియోజకవర్గంలో నాయకుల పార్టీ పనితీరుపై ప్రత్యేక నిగా ఉంచినట్లు సమాచారం ఇటీవల కాలంలో కూటమి పాలనలో కొనసాగుతున్న అంతర్గత రాజకీయాలలో కీలక నేతలపై కూటమి పెద్దలు ఆరా తీసినట్లు పార్టీ వర్గాలలో గుసగుసలు మొదలయ్యాయి ప్రస్తుతం ఆ నియోజకవర్గంలో జరుగుతున్న అసంతృప్తి రాజకీయాలపై రహస్యంగా ఓ సర్వే తెలిపిన వివరాలలో కూటమి కొంత శాతమే పనిచేస్తున్నట్లు సర్వే వర్గాలు రాష్ట్ర పెద్దలకు వెల్లడించినట్లు ముఖ్య సమాచారం ఏది ఏమైనా అప్పటికి నమ్ముకున్న ప్రజా ప్రతినిధి కోసం పని చేస్తారా లేక పార్టీ క్యాడర్ ను వదిలేసి ఇష్ట రాజ్యాంగ రాజకీయాల కొనసాగిస్తారా అనే విషయాన్ని వేచి చూద్దాం..!

## మెగా కార్డన్ సెర్చ్..!

: జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు
: ఆపరేషన్ వజ్రప్రహార్"లో భాగంగా డ్రగ్స్ నియంత్రణ చర్యలు
: 52 వాహనాలు స్వాధీనం 41 లిక్కర్ బాటిళ్లు సీజ్
: 350 మందికి తనిఖీలు 50 అనుమానిత ఇళ్ల పరిశీలన





**కర్నూలు, మార్చి 28, ప్రభాతవార్త :**
జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం "ఆపరేషన్ వజ్రప్రహార్"లో భాగంగా శనివారం జిల్లా వ్యాప్తంగా "మెగా కార్డన్ సెర్చ్ ఆపరేషన్ డే"ను నిర్వహించారు. రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు, ఈగల్ ఐజి ఆకే రవి కృష్ణ పర్యవేక్షణలో, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆధ్వర్యంలో అన్ని పోలీసు సబ్ డివిజన్‌లలో విస్తృత తనిఖీలు చేపట్టారు. పత్తికొండ సబ్ డివిజన్‌లో హోళగుంద పట్టణం, ఎమ్మిగనూరు సబ్ డివిజన్‌లో మంత్రాలయం పట్టణం, ఆదోని సబ్ డివిజన్‌లో చిన్న పెండెకల్ గ్రామం, కర్నూలు సబ్ డివిజన్‌లో నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని వీకర్ సెక్షన్ కాలనీలలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్‌లు నిర్వహించారు. మాదకద్రవ్యాల వినియోగం మరియు అక్రమ రవాణా నేరాలను అరికట్టడమే లక్ష్యంగా ఈ తనిఖీలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది కలిపి మొత్తం 196 మంది పాల్గొన్నారు. మొత్తం 350 మంది వ్యక్తులను తనిఖీ చేయగా, 50 అనుమానితుల ఇళ్లను పరిశీలించారు. 77 వాహనాలను తనిఖీ చేయగా, సరైన పత్రాలు లేని 52 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. మంత్రాలయం పోలీస్ స్టేషన్ పరిధిలో 41 లిక్కర్ బాటిళ్లను సీజ్ చేశారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, చట్టపరమైన దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేయడమే కాకుండా కుటుంబ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చే వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచ బడతాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసు అధికారులు, సిబ్బంది మరియు ప్రజలతో కలిసి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రతిజ్ఞ చేయించారు. సమాజాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని అధికారులు పేర్కొన్నారు. ఇలాంటి దాడులు నిరంతరం కొనసాగు తాయని, ప్రజల సహకారంతో డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ డిఎస్పీ వెంకట్రామయ్య, ఎమ్మిగనూరు డిఎస్పీ భార్గవి, కర్నూలు మహిళా డిఎస్పీ ఉపేంద్రబాబు, సిఐలు, ఎస్సైలు, ఈగల్ టీం, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ధీమా ఇవ్వని.. బీమా ఆసుపత్రులు..!



**ఆదోని విద్య మార్చి 28, ప్రభాతవార్త :**
కర్నూలు జిల్లాలో అత్యధిక పరిశ్రమలు ఉన్న ప్రాంతంగా ఆదోనికి పేరు ఉంది పట్టణంలో జిన్నింగ్ ప్రెస్సింగ్ నూనె మిల్లులు గతంలో నూలు మిల్లులు ఉండడంతో ప్రజలు ఎక్కువగా కార్మికులుగా జీవనం కొనసాగించేవారు గతంలో డైనిస్ ఆసుపత్రిగా మంచి పేరును కార్మికులలో కల్పించి వైద్య సేవలు అందిస్తున్న ఈఎస్ఐ ఆసుపత్రి పది పడకలతో ఉండేది అది గతం పాత ఈఎస్ఐ ఆసుపత్రికి అదనంగా 10 ఎకరాలలో నూతనంగా మరో భవనం నిర్మించి కార్మికులకు వైద్య సౌకర్యం కల్పించాలని ఉద్దేశంతో ఏర్పాటు చేసిన మరో కేంద్రం నేడు కార్మికులు సరైన వైద్యసదుపాయాలు పొందలేక పోతున్నారు ప్రస్తుతం ఈ రెండు ఆసుపత్రిలో కేవలం రోగనిర్ధారణ కేంద్రాలుగానే మిగిలాయి దీనికి కారణం ఆసుపత్రిలో నలుగురు రెగ్యులర్ డాక్టర్లు ఉండాల్సిన చోట కేవలం ఒక్కరు మాత్రమే రెగ్యులర్ డాక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్నారు మిగిలిన ముగ్గురు డిప్యూటేషన్ లపై వచ్చిన వారే 72 మంది వైద్య సిబ్బంది ఉండాల్సిన కేవలం 20 మంది మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. దీంతో కార్మికులకు ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు కలగడం లేదని విమర్శలు ఉన్నాయి పది పడకల ఆసుపత్రి ఉన్న ఇప్పటివరకు ఒక్కటంటే ఒక్క శాస్త్ర చికిత్స ఏ లేదంటేనే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు కార్మికుల జీతాల నుండి భీమా రూపంలో0.75 శాతం డబ్బులు పరిశ్రమల యాజమాన్యం వారి వైద్య భీమాకు చెల్లించాల్సి ఉంటుంది అయితే రోజుకు 137 రూపాయలు కన్నా తక్కువ ఉన్న కార్మికుల కు ఈ బీమా సదుపాయం ఉచితం అయితే ఈ పథకం కార్మికుల కు ఎలాంటి ప్రయోజనం లేదు కేవలం వ్యాధి నిర్ధారణ మాత్రమే చేసి తాత్కాలికంగా మందులు ఈ వ్యాధి నిర్ధారణ కేంద్రాల నుండి..

● వివరాలు 2లో

## రాంగ్ రూటు రావడం ద్వారా, యాక్సిడెంట్ ముగ్గురికి గాయాలు

**కర్నూలు అర్బన్ మార్చి 28, ప్రభాతవార్త :**
బళ్లారి చౌరస్తా డి మార్ట్ సమీపంలో రోడ్డు ప్రమాదం - ముగ్గురికి గాయాలు వివరాల్లోకి వెళ్తే చెన్నమ్మ సర్కిల్ నుంచి బళ్లారి చౌరస్తా వైపు వెళ్లే సర్వీస్ రోడ్డులో శనివారం సాయంత్రం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం, హరికృష్ణ (కిరాణా దుకాణంలో సేల్స్ మెన్), పరశురాం (లారీ డ్రైవర్), మోలాలి (సిమెంట్ షాపు ఉద్యోగి) ముగ్గురు తమ బైకులపై దుర్గా



హోటల్ ముందుగా ప్రయాణిస్తుండగా, అదే దారిలో వస్తున్న ఏపీ 21 టిడబ్ల్యూ 9741 నంబర్ ఆటోను డ్రైవర్ అతివేగంగా, నిర్లక్ష్యంగా నడిపి వీరిని ఢీకొట్టినట్లు సమాచారం. ఈ ఘటనలో హరికృష్ణకు ముఖంపై గాయాలు, మోలాలికి ముఖంపై రక్త గాయాలు, పరశురాంకు తల వెనుక భాగంలో తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన సమీపంలోని మదీనా ఎంటర్ప్రైజెస్ షాపు యజమాని ఇమ్రాన్ వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న అంబులెన్స్ సిబ్బంది గాయపడిన వారిని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి



(జీజిహెచ్)కు తరలించారు. ప్రస్తుతం వారు క్యాజువాలిటీ వార్డులో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై హరికృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఆన్ లైన్ లో 37.75 లక్షలు.. మోసపోయిన బాధితుడు

**ఆదోని క్రైమ్ మార్చి, 28 ప్రభాతవార్త:**



ఆదోని త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సీతారాం నగర్ కాలనీకి చెందిన వై పి అరుణ్ కుమార్, ఫిర్యాది వాట్సాప్ నందు తనకు పరిచయమైన వారి చేత బి ఓ బి క్యాప్స్ అనె వెబ్సైట్ నందు ట్రేడింగ్ ప్రారంభించి. మొదట్లో కొంత చిన్న మొత్తం లాభం చూపించి, తరువాత కాలక్రమేణా, వారి మార్గదర్శకత్వంలో, ఫిర్యాది సుమారు సుమారు 37 లక్షల రూపాయల 75 వేలు ను బి ఓ బి క్యాప్స్ నుండి 7 లావాదేవీలలో రకరకాల బ్యాంక్ అక్కౌంట్

● వివరాలు 2లో

## 108లోనే ప్రసవం - తల్లిబిడ్డ క్షేమం



**రుద్రవరం, మార్చి 28, ప్రభాతవార్తః**
రుద్రవరం 108 వాహనంలో ప్రసవం జరిగి తల్లిబిడ్డ క్షేమంగా ఉన్నారని 108 వాహనం ఈఎంటి ఎల్ శ్రీనివాసులు, పైలెట్ నాగరాజులు తెలిపారు. ఈసందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ మండలంలోని శ్రీరంగాపురం గ్రామానికి చెందిన జయలక్ష్మీ అనే మహిళ ప్రసవ వేదనతో బాధపడుతుండగా వారి బంధువులు 108 వాహనానికి సమాచారం అందించారన్నారు. దీంతో అక్కడికి చేరుకొని వారిని వాహనంలో నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలో ఆ మహిళ ప్రసవం అయిందన్నారు. దీంతో తల్లిబిడ్డ క్షేమంగా ఉన్నారన్నారు. వీరిని 108 వాహనంలో నంద్యాలప్రభుత్వాసుపత్రిలో చేర్పించడం జరిగిందని 108 సిబ్బంది తెలిపారు.

## తిరుమల గిరి ఫేస్-6 అనధికార లేఅవుట్

**– ప్లాట్లు కొని మోసపోవద్దని కమిషనర్ సూచన**

**కర్నూలు మున్సిపల్, మార్చి 28, ప్రభాతవార్తః**
నగరంలోని లక్ష్మీపురం గ్రామ పరిధిలో సర్వే నం.696 (పి) నందు తిరుమల గిరి ఫేస్-6 పేరుతో ఏర్పాటు చేసిన లేఅవుట్ అనధికారమని అందులో ప్లాట్లు కొని మోసపోవద్దని నగరపాలక సంస్థ కమిషనర్ పి విశ్వనాథ్ సూచించారు. ఈమేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎల్ఆర్ఎస్-2020 పథకం ద్వారా సైతం రియల్ ఏస్టేట్ యజమానులు ధరఖాస్తు చేసుకోలేదని అందులో రహదారులు, డ్రైనేజీ కాల్వలు వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాలు కల్పించడం జరగదని స్పష్టం చేశారు. కావున నగర ప్రజలు గమనించి అనాధికార లేఅవుట్‌లలో ప్లాట్లు కొనుగోలు చేయరాదని కమిషనర్ సూచించారు.



# పగటి దొంగలు.. పక్కనే ఉన్నారు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఒక రాష్ట్రంలో దొంగతనం చేసి, విమానాల్లో లేదా వేగవంతమైన వాహనాల్లో మరో రాష్ట్రానికి పారిపోయే అంతర్జాతీయ స్థాయి నెట్‌వర్క్‌లను కలిగి ఉన్నారు. నేటి దొంగల నుండి రక్షణ పొందడానికి సిసిటివి కెమెరాలు, స్మార్ట్ లాక్ సిస్టమ్స్ మరియు సైబర్ అవగాహన చాలా అవసరం.నేటి కాలంలో దొంగల నుండి, ముఖ్యంగా సైబర్ దొంగల నుండి మనల్ని మనం రక్షించుకోవడానికి జాగ్రత్తలు చాలా అవసరం. బ్యాంక్ అధికారులు అని చెప్పినా, బహుమతులు వచ్చాయని చెప్పినా మీ ఫోన్‌కు వచ్చే ఓటీపీ ని ఎవరితోనూ పంచుకోవద్దు. వాట్సాప్ లేదా ఎస్సెమ్మెస్ ద్వారా వచ్చే "ఉచిత ఆఫర్లు", "కెవైసి అప్‌డేట్" వంటి లింకులపై క్లిక్ చేయకండి. అవి మీ ఫోన్‌ను హ్యాక్ చేయగలవు. మీ ఈమెయిల్, సోషల్ మీడియా మరియు బ్యాంకింగ్ యాప్స్‌కు టూ స్టెప్ వెరిఫికేషన్ ఆన్ చేసుకోండి. ఇది మీ పాస్‌వర్డ్ తెలిసినా ఇతరులు లాగిన్ అవ్వకుండా అడ్డుకుంటుంది. పాత తాళాలకు బదులు బయోమెట్రిక్ (ఫింగర్‌ప్రింట్) లేదా మొబైల్ ద్వారా ఆపరేట్ చేసే స్మార్ట్ లాక్స్ వాడటం సురక్షితం. ఇంటి చుట్టూ కెమెరాలు ఉంచడమే కాకుండా, ఎవరైనా కదిలితే ఫోన్‌కు అలర్ట్ పంపే మోషన్ సెన్సార్లు అమర్చుకోవాలి. మీరు ఊరికి వెళ్తున్నప్పుడు ఆ ఫోటోలను వెంటనే పోస్ట్ చేయకండి. మీరు ఇంట్లో లేరనే విషయం దొంగలకు తెలియకుండా జాగ్రత్త పడండి. ఏటీఎం వాడేటప్పుడు కీప్యాడ్ పైన ఎవరైనా కెమెరాలు పెట్టారా లేదా కార్డ్ పెట్టే చోట ఏవైనా అదనపు పరికరాలు ఉన్నాయా అని గమనించండి. రైల్వే స్టేషన్లు లేదా హోటళ్లలో దొరికే ఉచిత వైఫైని ఉపయోగించి బ్యాంక్ లావాదేవీలు చేయకండి. ఒకవేళ మీరు సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేయండి లేదా సైబర్ క్రైమ్.జిఓవి.ఇన్ లో ఫిర్యాదు చేయండి. **సైబర్ నేరాలు వాటికి అమలయ్యే శిక్షలు :** భారతదేశం లో సైబర్ నేరగాళ్లకు శిక్షలు ప్రధానంగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం, 2000 మరియు భారతీయ న్యాయ సంహిత (గతంలో ఐపీసీ ) ప్రకారం నిర్ణయించబడతాయి. నేరం యొక్క స్వభావం మరియు తీవ్రతను బట్టి జైలు శిక్ష మరియు భారీ జరిమానాలు విధిస్తారు. వేరొకరి కంప్యూటర్ లేదా నెట్‌వర్క్‌లోకి అనధికారికంగా ప్రవేశించి డేటాను దొంగిలించినా లేదా ధ్వంసం చేసినా 3 ఏళ్ల వరకు జైలు శిక్ష లేదా ..5 లక్షల వరకు జరిమానా, లేదా రెండూ విధించవచ్చు. వేరొకరి పాస్‌వర్డ్, డిజిటల్ సంతకం లేదా గుర్తింపును మోసపూరి తంగా ఉపయోగించడం. మరొకరిలా నటించి ఆన్‌లైన్ ద్వారా మోసా లకు పాల్పడటం లాంటి వాటికి 3 ఏళ్ల వరకు జైలు శిక్ష మరియు ..1 లక్ష వరకు జరిమానా ఉంటుంది. ఎలక్ట్రానిక్ రూపంలో అశ్లీల సమాచారాన్ని ప్రచురించడం లేదా పంపడం, స్పష్టమైన లైంగిక చర్యలను ప్రచురించడం (సెక్షన్ 67ఎ ), పిల్లలకు సంబంధించిన అశ్లీల చిత్రాలను సృష్టించడం లేదా పంపిణీ చేయడం (సెక్షన్ 67బీ) లాంటి నేరాలకు మొదటిసారి నేరానికి 5 ఏళ్ల వరకు జైలు మరియు ..10 లక్షల వరకు జరిమానా. రెండోసారి నేరం చేస్తే 7 ఏళ్ల వరకు జైలు శిక్ష విధిస్తారు. దేశ సార్వభౌమాధికారానికి, భద్రతకు ముప్పు కలిగించే విధంగా సైబర్ దాడులకు పాల్పడటం. ఈ నేరానికి అత్యంత కఠినంగా జీవిత ఖైదు విధించే అవకాశం ఉంది. ఒక వ్యక్తి అనుమతి లేకుండా వారి ప్రైవేట్ భాగాల ఫోటోలను తీయడం లేదా ఇంటర్నెట్‌లో పెట్టడం చేస్తే 3 ఏళ్ల వరకు జైలు శిక్ష లేదా ..2 లక్షల వరకు జరిమానా వేస్తారు. సైబర్ మోసానికి గురైనప్పుడు వెంటనే నేషనల్ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 కి కాల్ చేయాలి లేదా స్థానిక సైబర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని పోలీసులు చెప్తున్నారు. **సైబర్ మరియు డిజిటల్ ఆర్థిక భద్రత :** ప్రస్తుత (2026) పరిస్థితుల్లో ప్రజల ఆర్థిక భద్రత కోసం ప్రభుత్వం అనేక రక్షణ చర్యలు మరియు పథకాలను అమలు చేస్తోంది. సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో, డిజిటల్ లావాదేవీల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారు. ఆర్థిక మోసాలకు గురైనప్పుడు తక్షణమే ఫిర్యాదు చేయడానికి నేషనల్ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ (1930) అందుబాటులో ఉంది. సిటిజన్ ఫైనాన్షియల్ సైబర్ ఫ్రాడ్ రిపోర్టింగ్ అండ్ మేనేజ్మెంట్ సిస్టమ్ ద్వారా ఇప్పటివరకు సుమారు ..8,189 కోట్లను మోసగాళ్ల చేతికి చిక్కకుండా కాపాడారు. ఏప్రిల్ 2026 నుండి అన్ని డిజిటల్ లావాదేవీలకు (యూపీ ఐ , మొబైల్ బ్యాంకింగ్) రెండు దశల ధృవీకరణ తప్పనిసరి చేయబడింది. మోసపోయిన బాధితుల ఖాతాల నుంచి నిధులను వేగంగా రికవరీ చేసేందుకు హోం మంత్రిత్వ శాఖ కొత్త విధానాలను (ఎస్ ఓ పి ) అమల్లోకి తెచ్చింది. అసంఘటిత రంగ కార్మికుల కోసం ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన మరియు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన వంటి తక్కువ ఖర్చుతో కూడిన బీమా పథకాలు అమలులో ఉన్నాయి.వృద్ధాప్యంలో ఆర్థిక భరోసా కోసం అటల్ పెన్షన్ యోజన ద్వారా నెలవారీ పెన్షన్ అందిస్తున్నారు. కొత్త పన్ను విధానం కింద ..12.75లక్షల వరకు ఆదాయం ఉన్నవారికి పన్ను మినహాయింపులు మరియు ప్రయోజనాలు పెంచబడ్డాయి.మ్యూచువల్ ఫండ్స్ మరియు స్టాక్ మార్కెట్లలో పెట్టుబడిదారుల ప్రయోజనాలను కాపాడటానికి 2026లో కొత్త సెబీ నిబంధనలు అమలులోకి వచ్చాయి. బంగారం మరియు వెండిపై ఇచ్చే రుణాల విషయంలో వినియోగదారులను రక్షించడానికి కఠినమైన విలువ కట్టే నిబంధనలను ప్రవేశపెట్టింది. మీ బ్యాంక్ ఓ టి పి లేదా పిన్ నంబర్లను ఎవరికీ చెప్పకండి. కనీసం 6నెలల ఖర్చులకు సరిపడా అత్యవసర నిధిని ఏర్పాటు చేసుకోండి. ఆన్‌లైన్ ద్వారా వచ్చే అనధికారిక లింకులను క్లిక్ చేయకండి.

## మమ్ముల్ని.. ఆపే దమ్ముందా..!

**(మొదటి పేజీ తరువాయి):** పోటీపడుతున్నారు. సుమారుగా 100ట్రాక్టర్లు నది కైరవాడి నాగలదిన్నె, గురజాల గ్రామ పరిధిలోని నది నుండి ఇసుకను తరలించుకొని పోతుండడం వల్ల దోపిడి రాజ్యం దొంగల ముఠా అన్నట్లుగా ఇసుక అక్రమ రవాణా సాగుతుందన్న విమర్శలు బాహటంగా వినిపిస్తున్నాయి. పైగా ట్రాక్టర్‌కు ఇసుకను నింపుకొని వెళ్తున్న క్రమంలో రోడ్డుపై అతివేగంగా ట్రాక్టర్ వెళ్తుంటే రోడ్డుపై ప్రయాణం చేసే వాహనదారులు ఆ ఇసుక కళ్ళల్లో పడుతుండడంతో మరింతగా అవేదన చెందుతూ ఇసుక దోపిడిదారులు తమ ప్రాణాలుకూడ తీసేలాఉన్నారంటూ శాపనార్థాలు పెడుతన్నారు. ఏవరు ఏమనుకున్నా ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తున్నా ఇసుక దోపిడిదారులు మమ్ముల్ని ఎవడు అపుతాడు ఆపే దమ్ము ఎవరికి ఉందన్న బరితెగింపుతో ఇసుక అక్రమ రవాణా సాగిస్తున్న తీరు తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. ఇసుక స్మగర్ల ఇలా నదినితోడేస్తు నదిని ఏడారిగా మార్చేవిధంగా వ్యవహారిసు్తండడం వల్ల తాగునీటి పథకాలకు సంబంధించి బోర్లు కూడ మెరాయించనున్నాయి. వేసవికాలంలో ప్రజలుపడే తాగునీటి ఇబ్బందులకు ఈ ఇసుక దొంగల దోపిడి విధానమే. శాపంగా మారుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇసుక దోపిడి చేసే విషయంలో రెండు గ్రూపు లుగా ఏర్పడి దోపిడికి దిగారు. ఇసుక అక్రమంగా తవ్వి తరలించుకుపోయే విషయంలో ధనదాహం తో రగిలిపోతున్న ఈ ఇసుక స్మగ్లర్లు ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో ఇసుక దోపిడి చిచ్చురేపి శాంతి భద్రతలకు భంగం కలిగించేవిధంగా వ్యవహరిస్తున్నారు. నదిలో 20 నుంచి 30 అడుగుల లోతు వరకు తవ్వకాలు జరపడం వల్ల అంతలోతు గుంతల్లోని నీరు గుర్తించక అటు రైతులు, ఇటు పశువుల కాపరులు ప్రమాదానికి గురయ్యే పరిస్థితులు కూడ చోటుచేసుకుంటు న్నాయి. **ఇలా వచ్చి అలా వెళ్లిపోతున్న అధికారులు..!** ఎమ్మిగనూరు నియోజకవర్గం నందవరం మండలంలో గత కొన్ని నెలలుగా వందలాది ట్రాక్టర్లతో ఇసుక అక్రమంగా తవ్వి తరలించుకుపోతున్న తీరు ప్రభుత్వ శాఖల్లోని అధికారులందరికి తెలిసిందే. దీనిపై అనేక మార్లు అధికారులకు ఫిర్యాదులు వెళ్లినా పట్టించుకున్న పరిస్థితులు కూడ లేవు. అక్కడ ఇసుక దోపిడి జరుగుతున్న తీరుపై వార్త తెలుగు దినపత్రికలో రెచ్చిపోతున్న ఇసుకాసురులు అన్న వార్తక కథనం ప్రచురితం అయింది. అయితే మండలస్థాయిలోని విధులు నిర్వహిస్తున్న పలువురు అధికారులు ఇసుక దోపిడి విషమై పత్రికలో వచ్చిన వార్త కథనం అధారంగా సంఘటనా స్థలానికి వెళ్లకుండా ఇసుక స్మగ్లర్లకే వత్తాసు పలికినట్లు సమాచారం. అధికారులు అక్కడికి వస్తారన్న భయం కూడ లేకుండా ఇసుక స్మగ్లర్లు ట్రాక్టర్లకు ఇసుక నింపుకొని దర్జాగా ప్రభుత్వ కార్యాలయాల ముందే వెళ్తున్న తీరు చుసు్తంటే అధికారులకు ఏస్థాయిలో ముడుపులు అందాయో ఇట్టే అర్థం చేసుకోవచ్చుంటున్నారు ప్రజలు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టకపోతే ఇసుక దోపిడి విషయంలో చోటుచేసుకుంటున్న వ్యతిరేక పరిస్థితులు ప్రభుత్వానికి అప్రతిష్ట తెస్తాయని పలువురు భావిస్తున్నారు.

## ఆన్ లైన్ లో 37.75 లక్షలు.. మోసపోయిన బాధితుడు

**(మొదటి పేజీ తరువాయి ) :** నెంబర్లకు రెండు బ్యాంక్ ఆఫ్ బరోడా, రెండు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మూడు యాక్సిస్ బ్యాంక్ కు బదిలీ చేశాడు.అతను బి.ఓ.బి క్యాప్స్ అని నుండి తన నిధులను ఉపసంహరించుకోవడానికి ప్రయత్నించినప్పుడు,అన్ని ఉపసంహరణఅభ్యర్థనలు తిరస్కరించబడ్డాయి మరియు నిధులు విడుదల చేయబడలేదు. అతను కస్టమర్ సర్వీస్ ను సంప్రదించినప్పుడు,అతను నిధులఉపసంహరణ తిరస్కరణల గురించి అడిగినప్పుడు, వాలు రూ.10,46,784 కమిషన్ అడగడం ప్రారంభించారు. అప్పుడు ఫిర్యాది మోసపోయినాని, తెలుసుకొని ఫిర్యాదు చేసిన బాధితుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న తెలిపిన సిఐ రామలింగమయ్య..

## ధీమా ఇవ్వని.. బీమా ఆసుపత్రులు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఇస్తారు ఏదైనా శాస్త్ర చికిత్సలాంటి పెద్ద రోగాలకు ఇక్కడి నుండి తిరుపతి కేంద్రంలో ఉన్న సూపర్ స్పెషాలిటీకి రోగిని సిఫారసు చేస్తారు దీంతో దాదాపు 600 కిలోమీటర్లు దూరంలో ఉన్న తిరుపతికి వెళ్లి చికిత్స చేయించుకోవడం పేద కార్మికుడికి పెద్ద ఇబ్బంది కలుగుతుంది దీంతో స్థానికంగా ఉన్న ప్రైవేటు ప్రభుత్వ ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తుందని కార్మికులు వాపుతున్నారు ఈ వ్యాధి నిర్ధారణ కేంద్రాల నుండి ఉమ్మడి కర్నూలు జిల్లా లోని 6 కేంద్రాలకు ఉమ్మడి అనంతపురంలోని ఐదు కేంద్రాలకు మందుల సరఫరా 95 మేరకు ఇక్కడ నుండే వెళ్తాయని శ్వాస కోశ నిపుణులు డాక్టర్ ఆంజనేయులు ప్రభాతవార్తకుతెలిపారు ఒక్క ఆదోని ప్రాంతం లోనే దాదాపు 15 వేల మంది గుర్తింపు పొందిన కార్మికులు ఈ వైద్యానికి అర్హులు కాగా జిల్లాలో సుమారు లక్ష ఇరవై నాలుగు వేల మంది అర్హులని తెలిసింది గుర్తింపు పొందిన ప్రతి కార్మికుడికి ఉచితంగా మందులు సెలవు కాలంలో 100 జీతం పొందే అవకాశం ఉంది శాశ్వత వికలాంగులు అయితే లేక పనిలో ఉండి మృతి చెందిన దాదాపు పది లక్షల వరకు జీవిత బీమా వర్తిస్తుంది ఇంత మంచి పథకాన్ని ప్రభుత్వం నీరుగార్చి కార్మికుడి పట్ల నిర్లక్ష్యం చూపడం సిగ్గుచేటు ఇప్పటికైనా సరైన సిబ్బందిని డాక్టర్లను నియమించి కార్మికులకు మెరుగైన వైద్య సౌకర్యం కల్పించాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి..

## గోనెగండ్లలో చలివేంద్రం ఏర్పాటు



**గోనెగండ్ల, మార్చి 28, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లలోని బస్టాండ్ ప్రాంగం నందు శనివారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను ఎంపీడీవో మణిమంజరి ప్రారంభించారు. ఎంపీడీవో మణిమంజరి,మేజర్ సర్పంచ్ హైమావతి,డీప్యూటీ ఎంపీడీవో అనంతశయన మాట్లాడుతూ బస్టాండ్‌లో తాగునీటి సౌకర్యం లేక ప్రయాణి కులు ఇబ్బందులు పడుతున్నారు. దీన్ని గుర్తించిన పంచాయతీ సిబ్బంది బస్టాండ్‌లో ప్రయాణికుల సౌకర్యర్థం చలివేంద్రంను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.మండల టీడీపీ కన్వీనర్ తిరుపతయ్యానాయుడు,బేతాలబడేసా, నూరఅహ్మద్, రామాంజినేయులు,చంద్రశేఖర్,షేక్షావలి,మహాల్ రహంతుల్లా,అక్బర్,మార్కెట్ యార్డు డైరెక్టర్ ఫకృద్దీన్,బాబునాయుడు, శ్రీధర్, కొండల్ షఫి, జానీ,టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## పోటా పోటీగా వేలం పాటలు



**ఆత్మకూరు, మార్చి 28, ప్రభాతవార్త :** ఆత్మకూరు పురపాలక సంఘంలో శనివారం జరిగిన వేలం పాటల ద్వారా రూ. 34 లక్షలు ఆదాయం వచ్చినట్లు ఇన్చార్జిమున్సిపల్ కమిషనర్ ఓబులేసు తెలిపారు. పురపాలక సంఘానికి 202627 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పురపాలక సంఘం వేలాలు ఉత్కంఠగా జరిగాయి. పురపాలక, కమిషనర్ ఓబులేసు పర్యవేక్షణలో వారపు సంత, దినసరి మార్కెట్, బస్టాండ్ ఫీజులు, కమేలాల అమ్మకాలకు సంబంధించి ఈ ప్రక్రియ నిర్వహించారు. పాటదారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా వేలం పాడారు. అత్యధిక ధర పలికిన వారికి ఫీజు వసూళ్ల బాధ్యతలను అధికారులు అప్పగించారు. కమిషనర్ ఓబులేసు మాట్లాడుతూ ఆత్మకూరు మున్సిపాలిటీకి ఆరు ఐటమ్స్ కి సంబంధించి వేలంపాటలు నిర్వహించగా 34 లక్షల రూపాయలు ఆదాయం వచ్చిందని, గత సంవత్సరంతో పోలిస్తే 15 లక్షల రూపాయలు అదనపు ఆదాయం వచ్చిందని పేర్కొన్నారు . అలాగే ఈ నెల 31వ తేదీలోపు మున్సిపాలిటీ పరిధిలోని ఇంటి యజమానులు వారి ఇంటి పన్నులు చెల్లించి వడ్డీలో 50 రాయితీ పొందే అవకాశం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కల్పించిందని తెలిపారు ఈ వేలంపాటలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ మద్దిలేటి, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో శిక్ష, జరిమాన



**కొలిమిగుండ్ల, మార్చి 28, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని అనంతపురం జిల్లా ధర్మవరం పట్టణంలో ఉన్న సిద్దపుట్ట కాలనీలో నివసిస్తున్న చెన్నప్పు కుమారుడు వి చిన్న ఆంజనేయులు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో బనగానపల్లె జూడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరచగా జేఎఫ్‌సిఎం ముద్దాయిని విచారించి నెల సాధారణ జైలు శిక్షతో పాటు రూ.3 వేలు జరిమాన విధించినట్లు కొలిమిగుండ్ల పోలీసులు తెలిపారు. కోర్టు అదేశాల మేరకు కొలిమిగుండ్ల పోలీసులు ముద్దాయిని ఆళ్లగడ్డ సబ్‌జైలుకు తరలించినట్లు కొలిమిగుండ్ల పోలీసులు తెలిపారు.

## ఏప్రియల్ 26 నుండి పాండురంగ స్వామి బ్రహ్మోత్సవాలు





**కోవెలకుంట్ల, మార్చి 28, ప్రభాతవార్త :** పట్టణ ప్రజల అరార్థ్యదైవమైన పాండురంగ స్వామి బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 26 నుండి మే నెల 7వ తేది వరకు నిర్వహిస్తున్నట్లు అయల ఉత్సవ కమిటి చైర్మన్ గుద్దేటి చిన్నవెంకటసుబ్బారెడ్డి, వైస్ చైర్మన్ కర్రిమద్దెల నాగేంద్రకుమారులు చెప్పారు. అందులో బాగంగా 26వ తేది అదివారము రాత్రి కోట తిరుణాళ, 27వ తేది సోమవారము పేట తిరుణాళ, 28వ తేది మంగళవారయు కొనేటి తిరుణాల, 29తేది బుదవారము తెల్లవారుజామున 4గంటలకు స్వామి వారి కళ్యాణము 30వ తేది గురువరాము హనుమద్వాహనము, 1వ తేది శుక్రవారము రాత్రి సింహవాహనము, 2వ తేది శనివారము రాత్రి శేషవాహనము,3వ తేది అదివారము గరుడవాహనము,4వ తేది సోమవారము రాత్రి గజేంద్రవాహనము, 5వ తేది మంగళవంగరము ఉదయం 10గంటలకు పూర్ణిహుతి,సాగం, సాయంత్రము రథోత్సవము, 6వ తేది మైల రథోత్సవము, 7వ తేది ఉదయం వసంత్సోవము నిర్వహించడమ జరుగుతుందని వారు చెప్పారు.

## నేడు కోవెలకుంట్ల కోఅపరేట్వు మహా సభ



**కోవెలకుంట్ల, మార్చి 28,ప్రభాతవార్త :** నేడు కోవెలకుంట్ల కోఅపరేట్వు బ్యాంకు మహా సభ నిర్వహిస్తున్నట్లు బ్యాంకు చైర్మన్ సముద్రాల శ్రీనివాసరావు చెప్పారు. ఈ మహా సభ ఏడాది చివరిలో అంటే ప్రతి సారి మార్చి మాసములో నిర్వహించడము జరుగుతుందని చెప్పారు. ఈసభకు బ్యాంకు పరిదిలో ఉన్న డైరెక్టర్లు, బ్యాంకు అదీనములో ఉండే వివిద బ్రాంచీ లో ఉండే సెక్రటరీలు పాల్గొంటారని చెప్పారు. కావున మహా సభను విజయవంతము చేయాలని చైర్మన్ శ్రీనివాసరావు పిలుపు నిచ్చారు.

## చీపురు పట్టిన సర్పంచ్, డిప్యూటీ ఎంపీడీఓ



**మద్దికెర, మార్చి 28, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మద్దికెరలో శనివారం నాడు స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా పంచాయతీ కార్యాలయాన్ని సర్పంచ్ బండారు సుహాసిని, డిప్యూటీ ఎంపీడీఓ విజయలక్ష్మి చీపుర పట్టుకుని శుభ్రం చేశారు. ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుని వారు చలివేంద్రం ఏర్పాటు చేశారు. చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజాప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## 11న చేపట్టిన ఆమరణ నిరాహారదీక్షను విజయవంతం చేద్దాం



**మద్దికెర, మార్చి 28, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మద్దికెరలో బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షులు రామచంద్రయాదవ్ ఏప్రిల్ 11న విజయవాడలో తలపెట్టిన ఆమరణ నిరాహార దీక్షకు సంబంధించిన కరపత్రాలను శనివారం నియోజకవర్గ బీసీవై కన్వీనర్ బొజ్జె పక్కీరప్ప విడుదల చేశారు. నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు.

## శక్తియాప్‌పై అవగాహన సదస్సు



**మహానంది, మార్చి 28, ప్రభాతవార్త:** శక్తియాప్ గురించి శనివారం విద్యార్థినిలకు పోలీసులు అవగాహన కల్పించారు. నంద్యాల జిల్లా ఎస్పీ, ఏఎస్పీ అదేశాల మేరకు మహానంది మండల పరిధిలోని అల్లినగరం, గ్రామంలోని ఎలిమెంటరీ పాఠశాలలో చదువుతున్న బాలికలకు ఎమర్జెన్సీ కాల్ గురించి అవగాహన కల్పించారు. ఎవరైనా అపరిచితులు కనిపిస్తే 112కు కాల్‌చేసి చెప్పాలని తెలిపారు. నంద్యాల శక్తిటీమ్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ డి ఎన్ ప్రసాద్ వెంకటేశ్వర్లు, రఫీ, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

## వాయిదా పడ్డ వేలం పాటలు



**రుద్రవరం, మార్చి 28, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని మేజర్ పంచాయితీలో శనివారం నిర్వహించాల్సిన మార్కెట్ వేలం పాటలను వాయిదా వేయడం జరిగిందని డిఎల్పీవో రాంబాబు తెలిపారు. శనివారం ఆయన తెలిపిన వివరాలమేరకు మేజర్ పంచాయితీలో వారాంతపు, దినసరి కభేలాలకు సంబంధించిన వేళాలను సర్పంచ్ విజయలక్ష్మీ ఆధ్వర్యంలో నిర్వహించామన్నారు. ఇందులో భాగంగా ఎంపీపీ వేలం పాటల్లో పాల్గొని పాటపాడి వారంతపు సంతను తనకు దక్కించుకున్నారన్నారు. నిబంధనలకు విరుద్దంగా వేలం పాటల్లో ప్రజా ప్రతినిధి పాల్గొనరాదని జరిగిన సంతమార్కెట్ వేలంను రద్దుచేసి వాయిదా వేయడం జరిగిందన్నారు. ఈ వేలం పాటలను తిరిగి ఎప్పుడు నిర్వహించేది తెలుపుతామన్నారు. డిప్యూటి ఎంపీడివో ప్రసాద్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శి రామకృష్ణ, సునీల్ కుమార్‌రెడ్డి, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ జయప్ప పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## మైపర్‌లో కేరియర్ గైడెన్స్



**కర్నూలు విద్య, మార్చి 28, ప్రభాతవార్త:** కర్నూలు నగరంలోని ఏ క్యాంపు నందు గల మైపర్ ఫార్మాసీ కళాశాల యందు ఫార్మా డీ, బి ఫార్మసీ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు కేరియర్ గైడెన్స్ మీద అవగాహన కల్పించడం జరిగింది. డా.మహేష్, డాక్టర్ రుద్ర జాబు జాబ్ అపర్చునిటీస్ ఫార్మ రంగంలో ఎలా ఉన్నాయి అలాగే విద్యార్థులు ఎటువంటి స్కిల్స్‌పైన అవగాహన పెంచుకోవాలి దాని వల్ల రాబోయే రోజుల్లో ఫార్మ రంగానికి మంచి డిమాండ్ ఉందని ప్రతిఒక్కరు వారి యొక్క కేరియర్‌ని జాగ్రత్తగా ఎంచుకొని స్థిరమైన ఉద్యోగాన్ని పొందాలని వారు కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డా.కాసర్ల సరేష్, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొలిమిగుండ్లలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛంధ్ర



**కొలిమిగుండ్ల, మార్చి 28, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని మండల అభివృద్ధి కారా్యలయంలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్రలో భాగంగా ప్రభుత్వం వారు నిర్ధేశించిన 0 వేస్ట్ మేనేజ్మెంట్ కింద మండల కార్యాలయ పరిధిలో తడి చెత్త పొడి చెత్త మరియు ప్రమాదాల వ్యర్థాలకు సంబంధించి సేకరించిన విభాగాలను సంబంధిత చెత్త డబ్బాల్లో వేయడానికి ఏర్పాటు చేయడం జరిగింది. మండల పరిషత్ కార్యాలయానికి పక్కన కాంపోస్ట్ కిట్‌ను తవ్వించడం జరిగింది. ఈకంపోస్టు కిట్ నందు తడిచెత్త ఏదైదే సేకరించబడిందో ఆ తడిచెత్తను అందులో వేసి భాగమగ్గపెట్టిన తరువాత మొక్కలకు సేంద్రియ ఎరువులుగా వాడడానికి అనుకూలంగా ఏర్పాటు చేయడమైంది. ఈకార్యక్రమంలో భాగంగా మండలంలో ఉన్నటువంటి వారందరు వారింటి పేరట్లో కంపోస్టు పిట్‌లను తవ్వుకొని తడి చెత్తను ఎక్కడంటే అక్కడ పడివేయకుండా నిర్ధేశించిన డబ్బాల్లో ఉంచి ఈయొక్క కంపోస్టు పిట్ నందు భాగమగ్గపెట్టి మొక్కలకు సేంద్రియ ఎరువులుగా ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న వారిచే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఎంపీడివో దస్తగిరిబాబు, డిప్యూటి ఎంపీడివో శ్రీధర్‌రెడ్డి, మండల ప్రచార కార్యదర్శి కోటపాడు శివరామిరెడ్డి, బి నాగార్జున్‌రెడ్డి, వేణుయాదవ్, అబ్దుల్ ఖాదర్, రామనాయుడు, నరసింహా, ఎంజిఎన్‌ఆర్‌జిఎస్, వెలుగు, మండల కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుద్యోగానికి చెక్..



**మంత్రాలయం, మార్చి 28, ప్రభాతవార్త;** నిరుద్యోగానికి చెక్ పెట్టి, ఉపాధి అవకాశాల్లో మంత్రాలయాన్ని ముందంజలో నిలపడం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి సంకల్పమని టీడీపీ యువ నాయకులు రాకేష్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం నియోజకవర్గంలో రెండోసారి జాబ్‌మేళాను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువతకు ఉద్యోగ అవకాశాలు అందించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. మాధవరం గ్రామంలో నిర్వహించిన జాబ్‌మేళాకు విశేష స్పందన లభించిందన్నారు. యువత భవిష్యత్ కోసం మంత్రి నారా లోకేష్‌బాబు రాష్ట్రస్థాయిలో కృషి చేస్తున్ననరన్నారు. జాబ్‌మేళాకు యువత భారీగా హాజరై ఉద్యోగ అవకాశాలను వినియోగించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జర్నలిస్టులు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

: ప్రభుత్వ ఆదేశాల మేరకు వైద్య శిబిరాలు : కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు, మార్చి 28, ప్రభాతవార్త :** సమాజానికి సమాచారాన్ని చేరవేసే జర్నలిస్టులు తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సూచించారు. శనివారం కిమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో సమాచార శాఖ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన జర్నలిస్టుల మెడికల్ క్యాంప్‌ను కలెక్టర్ సందర్శించారు. ఈ మెడికల్ క్యాంప్‌లో జర్నలిస్టులకు రక్తపోటు (బీపీ), రక్తంలో చక్కెర స్థాయి (షుగర్), ఈసీజీ, 2డీ ఎకో, సీరం క్రియాటినిన్ వంటి ముఖ్యమైన వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జర్నలిస్టులకు వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. నిత్యం పని ఒత్తిడితో ఉండే జర్నలిస్టులకు నిరంతర ఆరోగ్య పరీక్షలు అవసరమని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్వహించే మెడికల్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ జయమ్మ, కిమ్స్ వైద్యులు డా.ఎస్.భాను,డా.మహమ్మద్ నిహాల్,సీనియర్ మార్కెటింగ్ మేనేజర్లు కె.ఎం.బాషా, ఆనంద్ కుమార్ పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు హాజరయ్యారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారి విగ్రహావిష్కరణ



**వెల్దుర్తి, మార్చి 28,ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం వెల్దుర్తి మండలం బుక్కాపురం గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారి విగ్రహాన్నీ శనివారం పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఏర్పాటు చేసిన సభకు ఎమ్మార్పిస్ కర్నూలు జిల్లా అధ్యక్షులు రెడ్డిపోగు భాస్కర్ సభాధ్యక్షయత వహించారు. ఈ సభకు ముఖ్యతిదిగా హాజరైన మందకృష్ణ మాదిగ పాల్గొని వారు మాట్లాడుతూ ఈ గ్రామంలో అంబేద్కర్ గారి విగ్రహాన్ని పెట్టడం ఆనందదాయకమని అదే విధంగా అంబేద్కర్ గారి ఆలోచన విధానం ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. అదేవిధంగా అంబేద్కర్ విగ్రహంతో పాటు జ్యోతిరావు పూలే,బాబు జగ్జీవన్‌రావ్ విగ్రహాలను దళిత పేటలో పెట్టుకోవాలని ఆయనఅన్నారు. ఎమ్మెర్పి జాతీయనాయకులు గుండాల ఈశ్వరయ్య మాదిగ, ఇన్చార్జి దుమ్ము వెంకటేశ్వర్లు మాదిగ, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు సుభాష్ చంద్ర, ఎం ఈ ఎఫ్ సుబ్బ రాయుడు, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు, ఎంఈఎఫ్ నాయకులు,అంబేద్కర్ విగ్రహ కమిటీ అధ్యక్షులు చంద్రశేఖర్,పేపర్ రాముడు,వెంకటాద్రి, బావయ్య, నాగయ్య, కారం రాముడు మరియు విగ్రహ కమిటీమెంబర్లు, యువకులు మహిళలు ఎంఆర్పిఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## దళిత క్రైస్తవులపై సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగ విరుద్ధం

- జాతీయ మానవహక్కుల నేర నిరోధక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె దస్తగిరి



**అవుకు రూరల్, మార్చి 28, ప్రభాతవార్త:** దళిత క్రైస్తవులపై సుప్రీంకోర్టు రాజ్యాంగ విరుద్ధమని జాతీయ మానవ హక్కుల నేర నిరోధక సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు కోడూరు దస్తగిరి సమావేశంలో తీవ్ర విమర్శలు చేశారు. దళిత క్రైస్తవుల అంశంపై వెలువడిన తాజా సుప్రీంకోర్టు తీర్పుపై దస్తగిరి తీవ్రంగా స్పందించారు. ఈతీర్పు పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని ముఖ్యంగా భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 15 మరియు అర్టికల్ 25లను నేరుగా ఉల్లంఘిస్తుందని ఆయన పేర్కొనా న్రారు. ఈవిషయాన్ని ఆయన పత్రిక సమావేశంలో కేంద్ర ప్రభుత్వంపై కూడ గట్టి విమర్శలు చేశారు. అర్టికల్ 15 ప్రకారం మతం, కులం అధారంగా వివక్ష చూపరాదని రాజ్యాంగం స్పష్టం చెబుతుంది. అర్టికల్ 25 ప్రతిపౌరుడికి తనకు నచ్చిన మతాన్ని అనుసరించే స్వేచ్ఛను హామి ఇస్తుంది. ఈనేపథ్యంలో ఒక వ్యక్తి మతమార్పిడి చేసుకున్న కారణంగా అతనికి లభించే సామాజిక రక్షణలను తొలగించడం రాజ్యాం స్పూర్తికి విరుద్ధమని కోడూరు దస్తగిరి అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వం తప్పనిసరిగా ఈ తీర్పుపై పునర్విచారణ కోరుతూ సుప్రీంకోర్టు లో అప్పీల్ దాఖలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అణగారిన వర్గాల హక్కులను కాపాడడం ప్రభుత్వ బాధ్యతని ఈవిషయంలో కేంద్రం మౌనం వహించకూడదని ఆయన పేర్కొన్నారు. క్రైస్తవం, ఇస్లాం లేదా బౌద్ధం వంటి మతాలకు మారినప్పటికి షెడ్యూల్డ్ కులాలకు చెందిన వ్యక్తులు సామాజికంగా ఎదుర్కొనే వివక్ష పూర్తిగా తగ్గిపోలేదని ఆయన గుర్తుచేశారు. ఈసమస్యపై సమగ్ర అధ్యాయనం చేయడానికి ఏర్పాటు చేసిన బాలకృష్ణన్ కమిటీ నివేదిక ఇంకా వెలువడకపోవడం కూడ ఆయన విమర్శించారు. ఈ నివేదిక ఉద్దేశ్యపూర్వకంగా ఆలస్యం చేస్తుందని ఇది కుట్రగా భావించాల్సిన అవసరం ఉందన్నారు. అణగారిని వర్గాల హక్కులను పరిరక్షించేందుకు కేంద్ర ప్రభుత ్వం తక్షణం చర్యలు తీసుకోవాలని అవసరమైతే న్యాయపరమైన మార్గాల్లో ఈతీర్పును సవాలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## వ్యర్థరహిత సమాజాన్ని నిర్మిద్దాం..!



**కొత్తపల్లి, మార్చి 28, ప్రభాతవార్త:** కొత్తపల్లి మండలాన్ని వ్యర్థరహిత మండలంగా నిర్మిద్దామని ప్రత్యేక అధికారి చింతామణి, ఎంపీడీవో మేరిలు అన్నారు.వారు శనివారం ప్రభుత్వ అదేశాల మేరకు మండల పరిధిలోని దుద్యాల గ్రామంలో మండల అధ్యక్షురాలు కుసుమలత ఆధ్వర్యంలో, కొక్కెరంచ గ్రామాల్లో స్వచ్ఛంధ్ర, స్వచ్ఛదివస్ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రతినెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంనిర్వహిస్తున్నారు. ఈకార్యక్రమం నిర్వహిం చడం ద్వారా చిన్నపిల్లల దగ్గర నుండి పెద్దవారి వరకు అన్ని అంశాలపై అన్నివిధాలుగా అవగాహన నిర్వహిస్తున్నామన్నారు. ప్లాస్టిక్ నిషేధం, పర్యావరణహితమైన వస్తువులనే వాడడం, ఇంటిలోనే ఎరువులను తయారుచేసుకోవడం, తడిచెత్త పొడి చెత్త ఏలా వేరుచేయాలి అనే అంశాలపై ఆ గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించారు.ఎర్రమఠం గ్రామంలో ఎంఈవో నాగరాజు ఆధ్వర్యంలో శివపురం గ్రామంలో ఏపిఎం పుల్లయ్యలు స్వచ్ఛంధ్ర స్వచ్ఛదివస్ కార్యక్రమం నిర్వహించారు. ఉపాధి హామి ఏపీవో విమలమ్మ,అయా గ్రామాల పంచాయితీ సెక్రెటరీలు నాయకులు పాల్గొన్నారు.

## రమణీయం.. సీతారాముల రథోత్సవం



**కొత్తపల్లి, మార్చి 28, ప్రభాతవార్త:** కొత్తపల్లి మండలంలోని ఎదరుపాడు గ్రామంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో సీతారాముల రథోత్సవ కార్యక్రమం శనివారం పురోహితులు హరికృష్ణ, కానాల రాంమోహన్ అచార్యులు వేదమంత్రాలతో నడుమ గ్రామపెద్దల సమక్షంలో అంరంగవైభవంగా జరిగింది. ఆలయ పురోహితుల సీతారాముల ఉత్సవమూర్తుల విగ్రహాలను గ్రామంలో పల్లకీలో ఊరేగింపుగా తీసుకెళ్లారు. భక్తులు రథాన్ని పూలమాలలతో విద్యుత్ దీపాలతో అలంకరించారు. సీతారాముల దేవతా విగ్రహా ఉత్సవాలను రథంలో వేయించింపచేసి ప్రత్యేక పూజలు చేసి రథోత్సవం ప్రారంభించారు. మేళతాళాలు భాజభజంత్రీలు మంగళవాయిద్యాల నడుమ గ్రామంలోని పురవీధుల వెంట ఊరేగింపుగా రథోత్సవ కార్య క్రమం కన్నులపండువగా జరిగింది. రథోత్సవాన్ని భక్తులు లాగుతుండగా గ్రామస్థులు,మహిళలు ఉత్సవమూర్తులకు కాయకర్పూరాలు సమర్పించి సీతారాములను భక్తిశ్రద్ధలతో పూజించుకున్నారు. ఎలాంటి అసాంఘీక సంఘటనలు జరగకుండా కొత్తపల్లి ఎస్ఐ జయశేఖర్ పోలీసులు బందోస్తు ఏర్పాటు చేశారు.

## పది పబ్లిక్ పరీక్షలకు 412 మంది విద్యార్థులు ధుమ్మా

**కర్నూలు విద్య, మార్చి 28, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించబడుతున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో శనివారం జరిగిన పరీక్షలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య పరీక్షలు సజావుగా నిర్వహించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి తెలిపారు. కర్నూలు జిల్లా నుండి భౌతికశాస్త్ర పరీక్షకు 34,583 మంది విద్యార్థులు ధరఖాస్తు చేసుకోగా అందులో 34,171 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షకు హాజరవ్వగా. 412 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరయ్యారు. జిల్లా విద్యాశాఖాధికారి 05 పరీక్షా కేంద్రాలను, జిల్లా వా ్యప్తంగా ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్‌లు 53 పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించారని సిట్టింగ్ స్క్వాడ్‌లు 13 పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించారని ఎలాంటి మాల్‌ప్రాక్టిస్ కేసులు నమోదుకాకపోవడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. అదేవిధంగా జిల్లాలో అప్పాస్ ఎస్ఎస్‌సి మార్చి 2026 కర్నూలు జిల్లా నుండి మొత్తం 38 మంది విద్యార్థిని విద్యార్థులు ధరఖాస్తు చేసుకోగా 36 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగ ఇద్దరు విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఈపరీక్షలను పర్యవేక్షించడానికి కర్నూలు జిల్లా విద్యాశాఖాధికారి ఒక పరీక్ష కేంద్రాన్ని, ఫ్లయింగ్‌స్క్వాడ్‌లు 11 పరీక్షా కేంద్రాలను సిట్టింగ్ స్క్వాడ్‌లు 11 పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించారని ఎటువంటి మాల్ ప్రాక్టిస్ కేసులు నమోదు కాలేదని జిల్లా విద్యాశాఖాధికారి తెలిపారు.

## 10వ తరగతి పరీక్షలకు నలుగురు విద్యార్థులు గైర్హాజరు

**పగిద్యాల, మార్చి 28,ప్రభాతవార్త :** పగిద్యాల మండలం ముచ్చుమర్రి జెడ్పీపాఠశాలలో నిర్వహిస్తున్న 10వతరగతి పరీక్షా కేంద్రంలో శనివారం ఒక్కవిద్యార్థిమాత్రమే పరీక్షలకు గైర్హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ సిల్వరాచల్, డిపార్టుమెంటు అధికారి షంషీర్‌ఖాన్ తెలిపారు. మండలం పరిధిలోని లక్ష్మాపురం అంచవద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పరీక్షా కేంద్రంలో ముగ్గురు విద్యార్థులు గైర్హాజరయ్యారనీ, చీఫ్ సూపరింటెండెంట్ విజయభాస్కర్, డిపార్టుమెంటు అధికారి అరుణకుమారి తెలిపారు. పగిద్యాల పరీక్షా కేంద్రంలో అందరు పరీక్షలకు హాజరుకాగా నలుగురు ప్రైవేటు విద్యార్థులు పరీక్షలకు హజరైనట్లు చీఫ్ సూపరింటెండెంటు శ్రీరామచంద్రమూర్తి, డిపార్టుమెంటు అధికారి ఎల్లనాయుడు తెలిపారు.

# వైభవంగా శ్రీఆంజనేయస్వామి రథోత్సవం



**ఆస్పరి,మార్చి 28,ప్రభాతవార్త:** మండల పరిదిలోని హాలిగేర గ్రామంలో వెలసిన శ్రీఆంజనేయ స్వామి రథోత్సవం అత్యంత వైభవింగా జరిగింది. వేదపండితులు రూపా మోహాన్ శర్మ, ఆలయ అర్చకులు మల్లికార్జున, రమేష్, సత్యనారాయణ ఆధ్వర్యంలో గంగాపూజ, ఆంజనేయస్వామి శ్రీలక్ష్మివేంకటేశ్వరస్వామి, సీతా రాముల అభిషేకాలు, అలంకరణ, ఆకు పూజ ప్రత్యేకంగా అరటిపండ్లు, ద్రాక్ష పండ్లతో స్వామి వారికి అలంకరణ, మహా మంగళహారతి, రథాంగ హోమాన్ని ఆలయ ధర్మకర్త శివమోహాన్‌రెడ్డి చేతుల మీదుగా నిర్వహించారు. సాయంత్రం ఆలయ ధర్మకర్త శివమోహాన్‌రెడ్డి ఇంటి నుండి మేళతాళాలతో కుంభోత్సవాన్ని ఊరేగింపుగా వచ్చి రథోత్సవం వద్ద పూజలు చేశారు. అనంతరం జనసంధోహం మధ్య శ్రీరాముని నామస్మరణతో రథోత్సవాన్ని ముందుకు లాగి బసవన్న కట్ట దగ్గర పూజలు చేసి తిరిగి యధాస్థానానికి చేర్చారు. ఈ రథోత్సవాన్ని తిలకించేందుకు చుట్టు ప్రక్కల గ్రామాలు తంగరడోన, శంకరబండ్ల, చిరుమాన్‌దొడ్డి నుండి అదిక సంఖ్యలో వచ్చి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. రథోత్సవం వేడుకలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి భంధోబస్తు ఏర్పాటు చేశారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లింగమ్మ, ఎంపిటిసి రహింతుల్లా, టిడిపి మాజీ మండల కన్వీనర్ పరమారెడ్డి, వైసిపి నాయకులు నాయుడు, లాయర్ రామాంజిని,ప్రసాద్‌రెడ్డి, ఓంకార్‌రెడ్డి, టిడిపి నాయకులు రామాంజనేయులు, కరెంటు లక్ష్మన్న, వెంకటేష్, నాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ శివరాజు తదితరులు పాల్గొన్నారు.

## అప్సెట్ ప్రైస్ మార్కెట్ వేలం పాటదారులకు షాక్..!



**జూపాడుబంగ్లా, మార్చి 28, ప్రభాతవార్త :** నిర్ణీత ధర కంటే తక్కువగా ఉన్న ఏ బిడ్‌ను అంగీకరించ వద్దనేదే అప్సెట్ ప్రైస్ ముఖ్య ఉద్దేశ్యం. వరుసగా మూడు సంవత్సరాల వేలం పాటలను పరిగణలోకి తీసుకుని సగటు ధర నిర్ణయిస్తారు. ఈ నిర్ణయించిన ధరతోనే వేలం పాటలు ప్రారంభించాలి. ఈ అప్సెట్ ప్రైస్ ధర వల్ల వేలం పాటల్లో పాటదారులు పాల్గొనేందుకు ముందుకు రాకపోవడంతో అధికారులకు తలనొప్పిగా మారింది. మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలోని సంతమార్కెట్ వేలం పాటలు ఈఓఆర్‌డి పద్మావతి, కార్యదర్శులు ఫాతిమా, మణికంతల ఆద్వర్యం లో శనివారం నిర్వహించారు. 7 మంది పాటదారులు ఒక్కోరు రూ.5వేలు చొపున డిపాజిట్ చెల్లించి పాటలో పాల్గొన్నారు. సంతమార్కెట్ వేలం పాటలు అప్సెట్ ప్రైస్ రూ.1,91,000 లతో వేలం పాటలు ప్రారంభించారు. ఈ అప్సెట్ ప్రైస్ వల్ల పాటదారులు షాక్ గురైయారు. వేలం పాట ప్రారంభమైయి అరగంట సమయం అవుతున్నప్పటికి పాటదారులుఎవ్వరు పాటలోపాల్గొనక పోవడం తో చేసేది ఏమిలేక అధికారులు సంతమార్కెట్ వేలం పాటలు వాయిదా వేశారు.సంత మార్కెట్ గేట్ లారీలకు వసూళ్లు చేయకూడదని డ్రైవర్ల యూనియన్ నాయకులు కోర్టును అశ్రయించ డంతో లారీ లకు టోల్ వసూళ్లు చేయకూడదని న్యాయ స్థానం ఆదేశాలు ఇచ్చిందని డ్రైవర్ల సంఘం నాయకులు చెప్పడంతో గందరగోళ పరిస్థితులు తలెత్తాయి. లారీలకు ఖచ్చితంగా టోల్ వసూళ్లు చేసేటట్లు వుంటనే వేలం పాటలు నిర్వహించాలని గ్రామస్తులు గగ్గోలు పెట్టారు. ఈ విషయం డిడిఓ అన్వార భేగమ్ ద ృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని ఈఓఆర్‌డి తెలిపారు. డిడిఓ ఆదేశాల మేరకు అప్సెట్ ప్రైస్ తగ్గించి సంతమార్కెట్ వేలం పాటలు సోమవారం నిర్వహించడం జరుగుతుందన్నారు.

## వైకాపా నాయకులకు కొమ్ముకాస్తున్న సొసైటీ సిఈఓ



**జూపాడుబంగ్లా, మార్చి 28, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని 80బన్నూరు సహాకారం పరపతి సంఘం సిఈఓ చంద్రశేఖర గౌడు వైకాపా నాయకులకు కొమ్ముకాస్తున్నారని, శెనగ రైతులకు ఖాళీ సంచులు ఇవ్వకుండా సతాయిస్తున్నారని టిడిపి మండల కన్వీనర్ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో మండ్లెం గ్రామానికి చెందిన రైతులు శనివారం సాయంత్రం స్థానిక పోలీసుస్టేషన్‌కు కూతవేటు దూరంలో వున్న ఎన్‌హెచ్ 340సిపై ధర్నా నిర్వహించారు. దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ ధర్నా దాదాపు అర గంటసేపు నిర్వహించారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ప్రకారం శెనగల కొనుగోలు చేసేందుకు కొనుగోలు కేంద్రాలను ఈ నెల 9 వతేదిన ఏర్పాటు చేశారు. అయితే సిఈఓ చంద్రశేఖర్‌గౌడు మండలంలోని రైతులకు ఖాళీ సంచులు ఇ్వకుండా సతాయిస్తున్నాడని, రైతులు అడిగితే ఈ రోజు ఇస్తా, రేపు ఇస్తానని కాలయాపన చేయడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సహనం కోల్పోయిన రైతులు టిడిపి మండల కన్వీనర్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. స్పందించిన ఎస్ఐ మల్లికార్జున రైతులకు నచ్చజెపడంతో ధర్నా విరమించారు. ఈ సందర్బంగా మండల కన్వీనర్ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ సిఈఓ చంద్రశేఖర్ గౌడు ను వెంటనే సస్పెండ్ చేయాలని, ఎన్నో యేళ్లుగా జూపాడుబంగ్లాలోనే తిష్టవేశారన్నారు. సిఈఓను సస్పెండ్ చేయకపోతే ఆందోళన ఉధ ృతం చేస్తామని హెచ్చరించారు. తర్తూరు గ్రామనికి చెందిన రైతుల నుంచి కొనుగోలు చేసిన శెనగ బస్తాలను లారీలతో నందికొట్కూరులోని మార్కు ఫెడ్‌కు తరలించారన్నారు. తమ గ్రామంలో 100 సంచులు శెనగలు కాటా వేసారని, అవి కూడా రైతులు సొంత ఖర్చులతో మార్కుఫెడ్‌కు తీసుకొనిపోవాలని చెబుతున్నాతన్నారు. శెగనల కోసం మంజూరైన ఖాళీ సంచులను సిఈఓ సొంత ఊరైన పారుమంచాలకు తరలించారని ఆరోపించారు. టిడిపికి చెందిన రైతుల శెనగలు కొనుగోలు చేయకుండా వైకాపా నాయకులవి మాత్రమే కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు. మండ్లెం గ్రామానికి చెందిన రైతులకు ఖాళీ సంచులు ఇవ్వడం లేదని ధర్నా చేస్తానని హెచ్చరించడంతో అధికారులు స్పందించి ధరా ్న చేయ వద్దని, ఎన్ని సంచులు కావాలి, ఇపుడే పంపుతామని ఫోన్లు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ సందర్భంగా సిఈఓ చంద్రశేఖర్ గౌడు మాట్లాడుతూ శెనగల కొనుగోలుకు మండలానికి మొత్తం 6500 సంచులు మంజూరు కావడం జరిగిందన్నారు. వీటిలో తర్తూరుకు 1200 సంచులు, మండ్లెంకు 400 సంచులు, తరిగోపులకు 2300 సంచులు,లింగాపురం గ్రామానికి 500 సంచులు,తూడిచెర్లకు 70 సంచులు, పారుమంచాల కు 2000 సంచులు రైతులకు పంపిణీ చేయడం జరగిందన్నారు.

## ప్రథమ స్థానంలో నిలిచిన నంద్యాల భాష పొట్టేలు



**పగిడ్యాల, మార్చి 28, ప్రభాతవార్త :** శ్రీరామనవమి పండుగ సందర్బంగా పగిడ్యాలలో శనివారం ఆంధ్రప్రదేశ్, కర్నాటక పొట్టేళ్ల పందెంపోటీలలో నంద్యాలకు చెందిన భాష పొట్టేలు ప్రథమ స్థానంలో నిలిచింది. ద్వితీయ స్థానంలో పగిడ్యాల వెంకటస్వామి పొట్టేలు, తృతీయ స్థానంలో ప్రాతకోటకు చెందిన సుల్తాన్ పొట్టేలు నిలిచింది. ప్రథమ బహుమతి రూ. 12వేలు (దాత : బూజుల సుధాకరెడ్డి, బూజుల మనోహరెడ్డి) ద్వితీయ బఃహుమతి రూ. 8వేలు (దాత : కీ.శే.బూజుల మద్దిలేటిరెడ్డి,బూజుల శ్రీనివాసరెడ్డి, వారి జ్ఞాపకార్థం బూజుల మనోహరెడ్డి ) తృతీయ బహుమతి రూ. వేలు (దాత : పగిడ్యాల గ్రామరైతు కమిటీ ) దాతలు పొట్టేళ్ల యజమానులకు నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పగిడ్యాల గ్రామరైతు కమిటీ సభ్యులు బొగ్గల దామోదరెడ్డి, పెద్దిరెడ్డి భాస్కరెడ్డి, బొబ్బిటి నాగేశ్వరెడ్డి, రాయపు వెంకటరామిరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 6పళ్ళ విభాగం వృషభరాజముల బలప్రదర్శన పోటీలు

**పగిడ్యాల, మార్చి 28, ప్రభాతవార్త :** శ్రీరామనవమి పండుగ సందర్భంగా పగిడ్యాలలో వెలిసిన శ్రీలక్ష్మిచెన్నకేశవస్వామి తిరుణాలను పురష్కరించుకుని ఈ నెల 29వతేదీన (ఆదివారం)6పళ్ళ విభాగము వృషభరాజముల బలప్రదర్శన పోటీలను నిర్వహిస్తున్నట్లు పగిడ్యాల రైతు సంఘం కమిటీ సభ్యులు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 6పళ్ళ విభాగం వృషభరాజముల బలప్రదర్శన పోటీలలో గెలుపొందిన వృషభరాజముల యజమానులకు మొదటి బహుమతి రూ. 80వేలు రెండవ బహమతి రూ. 60వేలు, మూడవ బహుమతి రూ. 40 వేలు, నాల్గవ బహుమతి రూ. 30వేలు, ఐదవ బహుమతి రూ. 20వేలు, ఆరవబహుమతి రూ. 10వేలు, ఏడవ బహుమతి రూ. 5వేలు దాతల చేతులమీదుగా నగదు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ఆశక్తిగల వృషభరాజముల యజమానులు ప్రవేశరుసుము రూ. 500లు చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఆదివారం మధ్యాహ్నం 1గంటకు బలప్రదర్శన పోటీలను ప్రారంభించడం జరుగుతుందన్నారు. వృషభరాముల యజమానులకు భోజన వసతి ఏర్పాటు చేశామన్నారు. బొబ్బిటి దామోదరెడ్డి 9059868285, బొబ్బిటి నాగేశ్వరరెడ్డి 9949493857, పెద్దిరెడ్డి భాస్కరెడ్డి 9989492112, రాయపు వెంకటరామిరెడ్డి 7386963854 సెల్‌నెంబర్లను సంప్రదించాలనీ రైతు సంఘం కమిటీ సభ్యులు కోరారు.

## పగిడ్యాలలో వైభవంగా రథోత్సవం



**పగిడ్యాల, మార్చి 28,ప్రభాతవార్త :** శ్రీరామనవమి పండుగ సందర్భగా మండల కేం ద్రమైన పగిడ్యాలలో శనివారం రాత్రి రాత్రి 6.30 గంటలకు రథోత్సవం వైభవంగా జరిగింది. దేవాతామూర్తుల విగ్రహాలను రథంపై కూర్చో బెట్టి భాజా భజంత్రీలతో పురవీదుల గుండా ఊరేగింపు నిర్వహించారు. సమీప గ్రామాల ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి కాయ కర్పూరం అందజేశారు. రథోత్సవం కార్యక్రమంలో అత్యధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనడంతో పురవీదులు జనంతో కిక్కిరిసిపోయాయి. జెడ్పీటిసి పుల్యాల దివ్య, మండల ఉపాధ్యక్షురాలు పల్లె అరుణమ్మ, సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న, సింగిల్‌విండో అధ్యక్షుడు బొగ్గులదామోదరెడ్డి, రాష్ట్ర హౌసింగ్ కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ గంగి రెడ్డిగారి రమాదేవి, మండల ఉపాధ్యక్షురాలు పల్లె అరుణమ్మ, పల్లె సత్యనారాయణరెడ్డి, గౌరు అంబి రెడ్డి, గ్రామరైతు కమిటీ సభ్యులు రాయపు వెంకటరామిరెడ్డి, బొబ్బిటి నాగేశ్వరెడ్డి, పెద్దిరెడ్డిగారి భాస్కరెడ్డి, పుల్యాల శ్రీనివాసరెడ్డి, గంగిరెడ్డిగారి లక్ష్మిరెడ్డి, బన్నూరు రాజశేఖరెడ్డి, పుల్యాల రాజశేఖరెడ్డి, రాయపు గోవిందరెడ్డి, పల్లె రామేశ్వరెడ్డి, ఆధ్యాత్మిక వేత్త బొగ్గుల శివారెడ్డి, పాల్గొన్నారు. ఏలాంటి అవాంచనీయమైన సంఘటనలు జరకుండా నందికొట్కూరు రూరల్ సిఐ టి.సుబ్రమణ్యం అధ్వర్యంలో ముచ్చుమర్రి ఎస్ఐ నరేంద్ర, ఎఎస్ఐ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర.. స్వర్ణాంధ్రకు అందరు సహాకరించాలి



**నందికొట్కూరు, మార్చి 28, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర.. స్వర్ణాంధ్రకు ప్రతి ఒక్కరు సహాకరించాలని మున్సిపల్ కమీషనర్ జి.వెంకటరామిరెడ్డి పిలుపు నిచ్చారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర...స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్తానిక మున్సిపల్ కార్యాలయం నుండి పటేల్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతు పట్టణంలోని ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని భవిషత్ తరాలకు ఆరోగ్యవంతమైన, సుభిక్షమైన మరియు ఆనందకరమైన స్వర్ణాంధ్ర నిర్మించేందుకు అందరూ కృషిచేయాలని ఆయన ప్రజలు, అధికారులచే ప్రతిజ్ఞ చేయించారు. మున్సిపల్ కార్యాలయ అధికారులు, డిఈ, ఏఈలు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రంథాలయ విజ్ఞానం సమాజానికి చాలా అవసరం



**ఆదోనిలీగల్, మార్చి 28, ప్రభాతవార్త:** నేటి సమాజంలో గ్రంథాలయ పరిజ్ఞానం చాలా అవసరమని పట్టణంలోని సాష నర్సింగ్ హోమ్ డాక్టర్లు కిరణ్, రేష్మ దంపతులు పేర్కొన్నారు. శనివారం ఓవర్ బ్రిడ్జి సమీపాన ఉన్న గ్రంథాలయానికి ఉచితంగా ఫ్యాన్‌లు, లైట్లు అందించారు. గ్రంథాలయ అధికారిణి ఆశాజ్యోతి సమక్షంలో కిరణ్ కుమార్ దంపతులు మానత్వం, సేవాగుణంతో పంపిణీ చేసిన అనంతరం మాట్లాడారు. గ్రంథాలయ పరిజ్ఞానం నేటి సమాజానికి చాలా అవసరమన్నారు. ఈ సమాజంలో ఎక్కడ దొరకని అత్యంత విజ్ఞానం, పరిజ్ఞానం ఒక్క గ్రంథాలయంలో లభిస్తుందన్నారు. విద్యార్థులు గ్రంథాలయ పాఠకులు గ్రంథాలయ పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తమ నర్సింగ్ హోమ్‌లో పేదలకు, విద్యార్థులకు రాయితీలతో వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అనంతరం వైద్యులను గ్రంథాలయ అధికారులు, సిబ్బంది దుశ్శాలువా వేసి సన్మానించారు. గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి గ్రామం పరిశుభ్రంగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి



**ఆలూరు,మార్చి 28,ప్రభాతవార్త:** ప్రతి గ్రామం ఎప్పుడు పరిశుభ్రంగా ఉండాలని అప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆలూరు టిడిపి నియోజకవర్గం ఇన్‌చార్జ్ వైకుంఠం జ్యోతి అన్నారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర...స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్తానిక గ్రామ పంచాయితీ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు టిడిపి నాయకులు, అధికారులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పట్టణంలోని ప్రదాన వీధులలో ఉన్న చెత్త చెదారాన్ని తొలగిస్తూ ప్రజలకు అవగాహన కల్పించి, ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించడానికి ప్రతి ఒక్కరు తమ కృషి చేయాలని పిలుపు నిచ్చారు. టిడిపి నాయకులు, పంచాయితీ అధికారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వెలుగోడులో స్వచ్ఛ ఆంధ్ర.. స్వర్ణాంధ్ర



**వెలుగోడు,మార్చి 28,ప్రభాతవార్త:** పట్టణంలోని పలు ప్రాంతాలలో శనివారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహాసిల్దార్ శ్రీనువాసులు గౌడ్, ఎంపిడివో మధుసూధన్‌రెడ్డి, మేజర్ గ్రామ పంచాయితీ ఈవో నరేంద్ర ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర.. స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ అధికారులు, నాయకులు మాట్లాడుతు ప్రతి ఒక్కరు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. భవిషత్ తరాలకు ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని అంధించాలని తెలిపారు. సర్పంచ్ వేల్పుల జైపాల్, టిడిపి మండల అధ్యక్షుడు ముల్లా అబ్దుల్‌కలాం, సింగిల్ విండో ప్రశిడెంట్ మండ్ల శివశంకర్‌రెడ్డి, ఈఓఆర్డీ మురారి, మండల స్తాయి అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## రంగస్థల కళాకారులకు చేయూతనిస్తాం



**నందికొట్కూరు,మార్చి 28,ప్రభాతవార్త:** రంగస్థ కళాకారుల తమ పరిధిలో సహాకారం అంధిస్తామని మున్సిపల్ కమీషనర్ జి.వెంకటరామిరెడ్డి తెలిపారు. శనివారం స్తానిక జైకిసాన్ పార్కులో ప్రపంచ రంగస్థల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. టిడిపి నాయకులు సురేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతు కలాకారులకు అన్ని విధాల సహాయ సహాకారాలు అంధజస్తామని వారికి కావలసిన ప్రభుత్వ గుర్తింపు కార్డులు వచ్చేలా కృషిచేస్తామన్నారు. తాలుకాలోని 60 మంది కళాకారులకు శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. అధ్యక్షులు జయరాముడు. పక్కీరయ్య, కృష్ణ, మిమిక్రి అర్టిస్టు ఖాదర్‌బాబు, పులిపాటి రామకృష్ణ, సంగీతం కాల శ్రీను, గని శ్రీనువాసులు పాల్గొన్నారు.

## 98జీవో భాధితులకు సిపిఎం సంఘీభావం

**నందికొట్కూరు,మార్చి 28,ప్రభాతవార్త:** శ్రీశైలం ప్రాజెక్టు నీటి ముంపు భాధితులు ఉద్యోగవకాశాలు కల్పించాలని కోరుతు గత నాలుగు రోజులుగా చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు శనివారం సిపిఎం నాయకులు సంఘీబావం తెలిపారు. ఈ సందర్బంగా సిపిఎం పట్టణ అధ్యక్షుడు నాగేశ్వరరావు, సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఏసురత్నం, పట్టణ సిఐటియు అధ్యక్షులు పి.గోపాలకృష్ణ మాట్లాడుతు దశాబ్దాల కింద నుండి జీవో 98 హామీని కూటమి ప్రభుత్వంలోని సి.ఎం. లోకేష్, పవన్‌కల్యాణ్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని, దీంతో భాధితులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన కేటమి ప్రభుత్వం స్పందించి జాబ్‌క్యాలెండర్ మరియు రూ.20 లక్షల ఉద్యోగాలు హామీ ఇచ్చిన నాయకులు నీటి ముంపు భాధితులకు న్యాయం చేయకపోవడం దారుణమని వెంటనే జీవో ప్రకారం నీటి ముంపు భాధితులకు న్యాయం చేయాలని లేని పక్షంలో సిపిఎం వారికి అండగా నిలిచి దశలవారిగా ఆంధోళనలు చేపడుతామని వారు తెలిపారు. రిలే నిరాహార దీక్షలో జయన్న, చంద్రశేఖర్, మురలీ, లింగమయ్య, జమ్మన్న, జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క ఓటుతో గెలిచిన ఏనుగుల మధుబాబు



**పత్తికొండ,మార్చి 28,ప్రభాతవార్త:** హోరాహోరిగా సాగిన పత్తికొండ బార్ అసోసియేషన్ ఎన్నికలలో ఒక్క ఓటుతో గెలిచి చరిత్రకారుడిగా నిలిచిన ఏనుగుల మదుబాబు ప్యానల్ రెండవ సారి గెలిచి చరత్ర సృష్టించారు. శనివారం జరిగిన ఈ ఎన్నికలలో జనరల్ సెక్రటరీగా జగదీష్ 22 ఓట్లతో విజయం సాధించారు. వైస్ ప్రసిడెంట్‌గా జై.రవికుమార్ 9 ఓట్లతో, లైబ్రెరియన్ పోటీలో నరసరావు 5 ఓట్లతో విజయం సాధించారు. కోశాధికారి లేడీ రిప్రజెంటేటివ్ షేక్ షాజిదా బేగం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బార్ అభివృద్ధికి కృషి చేస్తానని ఏనుగుల మదుబాబు అన్నారు. ఎన్నకైన వారిని న్యాయవాదులందరూ ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## హాలిగేరలో నీటి సమస్య పరిష్కారం



**ఆస్పరి,మార్చి 28,ప్రభాతవార్త:** మండల పరిదిలోని హాలిగేర గ్రామంలో వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని నీటి సమస్యను పరిష్కారించేందుకు రెండు మినీ ట్యాంకులను సర్పంచ్ నింగమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి మినీ ట్యాంకులను ప్రారంబించారు. ఈ సంధర్భంగా సర్పంచ్ మాట్లాడుతు గ్రామంలో ఐదేళ్ల కాలంలో ఎన్నో అభివృది ఓద పథకాలకు శ్రీకారం చుట్టామన్నారు. గ్రామంలో మా కుటుంబంపై నమ్మకం ఉంచి తమను గెలిపించినందుకు గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వాటర్ సమస్యను పరిష్కారించి ప్రజల రుణం తీర్చుకున్నామన్నారు. అనంతరం అధికారులకు, సర్పంచ్, ఎంపిటిసీలకు శాలువలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. పంచాయితీ కార్యదర్శి వెంకటేష్, ఎంపిటిసీ రహింతుల్లా, ఆలయ ధర్మకర్త శివమోహాన్‌రెడ్డి, లింగమయ్య, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత కోసం శ్రమదానం మున్సిపల్ సిబ్బంది ప్రతిజ్ఞ



**ఎమ్మిగనూరు టౌన్, మార్చి 28, ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణ పరిశుభ్రతను మెరుగుపరచడమే లక్ష్యంగా ఎమ్మిగనూరులో మున్సిపల్ సిబ్బంది స్వచ్ఛత కోసం శ్రమదానం చేస్తూ శనివారం ప్రతిజ్ఞ చేశారు."స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర" (శీతిశీతి) కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన అవగాహన ర్యాలీ అనంతరం ఈ ప్రతిజ్ఞ కార్యక్రమం జరిగింది. మున్సిపల్ కమిషనర్ ఎన్. గంగిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, రోజూ కొంత సమయం కేటాయించి స్వచ్ఛత కార్యక్రమాల్లో పాల్గొనాలని సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, పరిశుభ్రత కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రజలందరి భాగస్వామ్యంతో సాధ్యమవుతుందని అన్నారు. తడి, పొడి, హానికర వ్యర్థాలను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించడం ద్వారా నగర పరిశుభ్రతకు తోడ్పడాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ర్యాలీ సోమప్ప సర్కిల్ మీదుగా సాగుతూ"పరిశుభ్రం – ఆరోగ్యం", "ఒక అడుగు ముందుకు స్వచ్ఛత వైపు" వంటి నినాదాలతో ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మెప్మా రిసోర్స్ పర్సన్లు, సచివాలయ సిబ్బంది, సాంకేతిక విభాగం అధికారులు మరియు శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

## సబ్‌జైలును తనిఖీ చేసిన జడ్జి



**ఆదోనిలీగల్, మార్చి 28, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని సబ్‌జైలును శనివారం 2వ అదనపు జిల్లా జడ్జి పి.జె.సుధ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జైలు ప్రాంగణాన్ని పరిశీలించి, ఖైదీల యోగ క్షేమాలు, ఆహార సరఫరా, వైద్య సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. జడ్జి మాట్లాడుతూ ముద్దాయిలందరికీ ఉచిత న్యాయవాది కల్పించే వెసులుబాటు ఉందని, ఎవరికైనా ఆర్థిక స్తోమత లేని వారు ఉంటే వారికి లీగల్ సర్వీసెస్ అథారిటీ వారి తరపున ఉచిత న్యాయవాదిని నియమిస్తా మన్నారు. ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. జైలు సూపరింటెండెంట్ నజీర్‌అమ్మద్, లీగల్ ఎయిడ్ సి.ఆనంద్, కారాగార సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రంప్ చేతుల్లో మోడీ కీలుబొమ్మ

– ప్రజల కోసం కాదు..కార్పోరేట్ల కోసమే మోడీ పాలన – సిపిఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ

**ఆలూరు,మార్చి 28,ప్రభాతవార్త:** దేవ ప్రదాని నరేంద్ర మోడీ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేతిలో కీలుబొమ్మగా మారిపోయారని సిపిఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ తీవ్రస్తాయిలో విమర్శించారు. శనివారం పట్టణంలో వాసవి కల్యాణ మండపంలో ఏఐటియూసీ కర్నూలు జిల్లా 21వ మహాసభలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలో ప్రధాన రహదారుల గుండా కార్మికులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏఐటియూసీ జిల్లా అధ్యక్షుడు అజయ్‌బాబు అధ్యక్షతన జరిగిన భహిరంగ సభకు ముఖ్య అతిథిగా హాజరయిన ఆయన మాట్లాడుతు ఆంధ్రప్రదేశ్ లో సంక్షేమం పేరుతో గత ముఖ్యమంత్రి జగన్‌మోహాన్‌రెడ్డి ఐదేళ్లలో రూ.3.31 లక్షల కోట్లు అప్పు చేసినట్లు ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 22 నెలలోనే రూ.3.40 లక్షల కోట్లు చేశారని ఆయన ఆరోపించారు. కర్నూలు జిల్లా సమగ్రాభివృద్ధికి రూ.20 వేల కోట్లు కేటాయించాలని, జిల్లాలో పెండింగ్‌లో ఉనన నీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని, పశ్చిమ ప్రాంతమైన ఆలూరు అబివృద్ధి కోసం వేదావతి ప్రాజెక్టును పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజలకు, రైతుకలు సాగునీరు తాగగు నీరు అంధించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం ఏఐటియూసీ రాష్ట్ర అధ్యక్షుడు రావులపల్లి రవీంద్ర, సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, జిల్లా కార్యదర్వి మునెప్ప ప్రసంగించారు. మహాసభల సందర్భంగా గురవయ్యల నృత్యాలు, ప్రజానాట్య మండలి కలాకారుల ఆటలపాటలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటసుబ్బయ్య, రామాంజనేయులు, అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యాక్షురాలు లలితమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 4న స్వాతి వేడుకలు నిర్వహణ



**బనగానపల్లె, మార్చి 28 ప్రభాతవార్త;** పట్టణ శివారులోని భానుముక్కల గ్రామ సమీప రవ్వలకొండలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ చెంచులక్ష్మి సమేత పావన నరసింహస్వామి దేవస్థానంలో ఏప్రిల్ 4, శనివారం నాడు స్వాతి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు దేవస్థానం వ్యవస్థాపక అధ్యక్షులు బాలిశెట్టి పావన నరసింహమూర్తి తెలిపారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ, ఈ స్వాతివేడుకలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీ ర్వాదాలు పొందాలని కోరారు. ఈ దేవస్థానానికి ప్రత్యేకత ఏమిటంటే, ఇక్కడ ఎలాంటి ఉండి, దక్షిణ లేదా చందాలు తీసుకోరని స్పష్టం చేశారు. దేవస్థాన నిర్మాణకర్త,ధర్మకర్తగా మరియు విశ్వహిందూ పరిషత్ ప్రచారకుడిగా సేవలం దిస్తున్న ఆయన, భక్తులందరూ ఈ పవిత్ర కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం



**హాలహర్వి, మార్చి 28, ప్రభాతవార్త;** పరిసరాల పరిశుభ్రత పాటిస్తే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఈఓపీఆర్‌డీ రామాంజనేయులు అన్నారు. శనివారం మండలకేంద్రమైన హాలహర్విలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రత వల్ల మలేరియా, డెంగ్యూ తదితర విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని తెలిపారు. అలాగే వ్యర్థ పదార్థాలు రోడ్లపై వేయకుండా చెత్తబండిలో వేయాలని కోరారు. ప్రతిరోజూ పారిశుద్ధ్య కార్మికులు రోడ్లపై ఉన్న వ్యర్థాలను తొలగించాలని ఆదేశించారు. సర్పంచ్ మల్లికార్జున, ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు ఓంప్రకాష్, నరసింహా, రామకృష్ణ పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలి



**ఆదోనిటౌన్, మార్చి 28, ప్రభాతవార్త;** ప్రతిఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి పెంచాలని కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ పిలుపునిచ్చారు. స్వచ్ఛ ఆంధ్ర–స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఆదోని పట్టణంలోని మండగిరి గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షురాలు పాల్గొని మొక్కలు నాటి నీరు పోశారు. ఆమె మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా, అభివృద్ధి దిశగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రజలతో కలిసి స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహిస్తూ పరిశుభ్రతపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే స్వర్ణాంధ్ర సాధ్యమని తెలిపారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని ఆమె పిలుపునిచ్చారు. డీఎల్‌పీవో తిక్కమ్మ, ఎంపీడీఓ నాగరాజు, సెక్రటరీ శ్రీనివాస్, ఈఓపీఆర్‌డీ నాగరాజు, మాజీ ఎంపీపీ మురళి, బాబురావు, మాజీ కౌన్సిలర్ మారుతి, సోమిరెడ్డి నాగేంద్ర, మల్లి రాజశేఖర్, భరత్, చంద్ర పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పంచాయతీ వేలం పాటలు




**హొళగుంద, మార్చి 28, ప్రభాతవార్త;** స్థానిక మేజర్ గ్రామ పంచాయతీకి చెందిన ఆదాయ వనరులైన బస్టాండులోని ఐదు హోటల్ స్థలాలు, వారపు సంత మార్కెట్, బస్టాండు (వాహనాల రుసుము వసూలు), సుజల స్రవంతి వాటర్ ప్లాంట్, కమేలాలకు శనివారం వేలం పాటలు జరిగాయి. 2026–27 సంవత్సరానికి సంబంధించి ఏప్రిల్ నెల నుంచి వచ్చే ఏడాది మార్చి చివరి నాటికి వరకు కాంట్రాక్ట్ ఇవ్వడానికి సర్పంచ్ చలవాది రంగమ్మ అధ్యక్షతన ఈఓపీఆర్‌డీ చక్రవర్తి ఆధ్వర్యంలో పంచాయతీ సెక్రటరీ రాజశేఖర్‌గౌడ్ ఈ వేలం పాటలు నిర్వహించారు. బస్టాండులోని హోటల్ స్థలం–1ని దిడ్డి చిన్న మల్లయ్య రూ.3.75 లక్షలు, హోటల్ స్థలం–2ను నూర్జహాన్ రూ.3.57 లక్షలు, హోటలల్‌స్థలం–3ని దిడ్డి నాగప్ప, హోటల్ స్థలం–4ను వీరన్నగౌడ్ రూ.3.68 లక్షలకు, హోటల్ స్థలం–5ను చాకలి పార్వతి రూ.62 వేలకు దక్కించుకోగా, వారపు సంత మార్కెట్, కమేళా, బ స్టాండులో వాహనాల రుసుము వసూలు చేసే దానిపై వేలాలను వాయిదా వేసినట్లు సెక్రటరీ రాజశేఖర్‌గౌడ్ తెలిపారు. ఈ వేలం పాటలో గతాని కన్నా రూ.2.50 లక్షల ఆదాయం పెరిగినట్లు ఆయన వెల్లడించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హొళగుంద ఎస్ఐ దిలీప్‌కుమార్, సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత



**దేవనకొండ, మార్చి 28, ప్రభాతవార్త;** పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని టీడీపీ మండల కన్వీనర్ విజయ్‌భాస్కర్‌గౌడ్ పేర్కొన్నారు. ఆలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు ప్రతినెల నాలుగో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తుందని తెలిపారు. మండలంలోని నేలతలమరి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. టీడీపీ మండల కన్వీనర్ విజయ్‌భాస్కర్‌గౌడ్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ బాధ్యతగా మొక్కలునాటి నీరుపోసి పెంచాలన్నారు.పరిసరాల పరిశుభ్రతకు పాటుపడాలన్నారు.ఎక్కడైనా పారిశుద్ధ్యం లోపిస్తే పంచాయతీ కార్మికులకు తెలియజేయాలని సూచించారు.నేలతలమరి సర్పంచ్ నాగరాజుగౌడ్,సచివాలయ సిబ్బంది తులసిమోహిని, సుల్తాన్,నవీన్‌కుమార్,హెచ్ఎం సుధాకర్,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## టీడీపీ పార్టీ ఆధ్వర్యంలో ఎద్దుల బండలాగుడు పోటీలు



**గడివేముల, మార్చి 28, ప్రభాతవార్త;** శ్రీరామ నవమి పండగ సందర్భంగా కె.బొల్లవరం గ్రామంలో సేద్యపు ఎద్దుల బండలాగుడు పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రథమ బహుమతి బోయిని సుబ్బరాయుడు ఎద్దుల జత రూ.6 వేలు, రెండో బహుమతి ఒండుట్ల గ్రామానికి చెందిన కె.సుధాకర్ ఎద్దుల జత రూ.5 వేలు, మూడో బహుమతి ఒండుట్ల గ్రామం దొర్నాల రంగస్వామి ఎద్దుల జత రూ.4 వేలు, నాలుగో బహుమతి కె.ఆంజనేయులునాయక్ ఎద్దుల జత రూ.3 వేలు, ఐదో బహుమతి కె.నాగేశ్వరనాయక్ ఎద్దుల జత రూ.1000 పొందారు. గెలుపొందిన ఎద్దుల యజమానులకు కె.బొల్లవరం గ్రామ టీడీపీ నాయకురాలు, మండల క్లస్టర్ ఇన్‌చార్జి బత్తుల సుభద్రమ్మ, గుండ్ల సుధాకర్, టీడీపీ సీనియర్ నాయుకలు తలారి బాలచంద్రుడు, టీడీపీ నాయకులు కొండరాజు నాగరాజు, ఉవ్వల నాగేంద్ర బహుతులను అందించారు. వారు మాట్లాడుతూ ప్రతిఏటా శ్రీరామనవమి సందర్భంగా బండలాగుడు పోటీలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఎద్దుల బండలాగుడు పోటీలు ప్రశాంతంగా జరిగాయని చెప్పారు.

## గెలుపొందిన వృషభరాజంలకు బహుమతుల ప్రధానం



**ప్యాపిలి, మార్చి 28, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎర్రగుంట్లపల్లి గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించిన కిలారి దేశపు ఎద్దుల రాతి దూల పోటీలను నిర్వహించారు. పోటీలలో మొదటి స్థానంలో నిలిచిన గ్రామానికి చెందిన వృషభలకు మొదటి బహుమతిగా 30 వేల రూపాయలను పోతిరెడ్డి రజనీకాంత్ రెడ్డి అందించారు. అదేవిధంగా ద్వితీయ స్థానంలో నిలిచిన గోవిందవాడకు చెందిన వృషభలకు ద్వితీయ బహుమతిగా 20వేల రూపాయలను మెట్టు మహిధర్ రెడ్డి, పోతిరెడ్డి భరత్ రెడ్డిలు అందించారు. మూడవ స్థానంలో నిలిచిన చెందిన వృషభలకు మూడో బహుమతిగా 15 వేల రూపాయలను గ్రామ ప్రజలు అందించారు. నాలుగో స్థానంలో నిలిచిన చెందిన వృషభరాజం లకు పదివేల రూపాయలను బోడేపాటి నాగభూషణ్ రెడ్డి అందించారు. 5వ స్థానంలో అందించిన వృషభాలకు ఐదవ బహుమతిగా ఎనిమిది వేల రూపాయలను తలారి లక్ష్మయ్య గంగాధర్ లు అందించారు. ఆరవ స్థానంలో నిలిచిన వృషభలకు ఆరవ బహుమతిగా ఆరు వేల రూపాయలను పోతిరెడ్డి ధీరజ్ రెడ్డి జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు అందించారు. ఏడవ స్థానంలో నిలిచిన వృషభాలకు నాలుగు వేల రూపాయలను మన్నెపు కిట్టు, రమేష్ అందించారు. ఎనిమిదవ బహుమతి ఎనిమిదవ స్థానంలో నిలిచిన వృషభలకు ఎనిమిదవ బహుమతిగా మూడు వేల రూపాయలను గొల్ల రాము, గొల్ల మహేష్ లు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మీ ఇంటిలాగే వీదులను కూడా పరిశుబ్రంగా ఉంచండి

**కోవెలకుంట్ల, మార్చి 28,ప్రభాతవార్త :** మీ ఇంటి లాగే మీ వీదులను కూడా పరిశుబ్రంగా ఉంచుకోవాలని డిప్యుటి యంపిడిఓ ప్రకాశ్‌నాయుడు అన్నారు. స్వచ్ఛ అంద్రా స్వర్ణాంద్రలో బాగంగా శనివారము స్థానిక డంప్‌యాడు నందు కార్యక్రమము చేపట్టారు. ఈ కార్యక్రమమలో తహశీలుదారు పవన్‌కుమారరెడ్డి, ఇతర మండల స్థాయి అదికారులుయ పాల్గొన్నారు.

# జిడిడిపి పెంచేందుకు.. కార్యాచరణ



**కర్నూలు, మార్చి 28, ప్రభాతవార్త :** నియోజకవర్గాల వారీగా జిల్లా స్థూల దేశీయోత్పత్తి (జిడిడిపి) పెంచేందుకు సమగ్ర యాక్షన్ ప్లాన్ రూపొందించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి నియోజకవర్గ స్పెషల్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన నియోజకవర్గ విజన్ కార్యాచరణ ప్రణాళిక సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. 202526 సంవత్సరానికి సంబంధించి కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్‌లలో అన్ని నియోజకవర్గాలు 85 శాతం పైగా స్కోరు సాధించి గ్రేడ్ ఏ‌ప్లస్‌లో ఉన్నాయని తెలిపారు. అయితే అక్కడితో ఆగకుండా 202627లో 90 శాతం పైగా స్కోరు సాధించి గ్రేడ్ ఏ+లో నిలిచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. డేటా ఎంట్రీని నిర్ణీత కాలంలో పూర్తి చేయడం కూడా అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన తర్వాత వ్యవసాయ రంగం వాటా పెరిగినప్పటికీ, పారిశ్రామిక మరియు సేవా రంగాల వాటాలు గణనీయంగా తగ్గినట్లు తెలిపారు. ముఖ్యంగా సేవా రంగ ఆదాయం 10 శాతం కంటే ఎక్కువగా పడిపోవడం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపిందన్నారు. పరిశ్రమల స్థాపన, సేవా రంగ ప్రోత్సాహం, ఉపాధి అవకాశాల పెంపు ద్వారా తలసరి ఆదాయం పెంచవచ్చని వివరించారు. జిల్లా భౌగోళిక పరిస్థితుల దృష్ట్యా ఫిషింగ్, అటవీ రంగాలు తక్కువగా ఉన్నాయని, హార్టికల్చర్, వ్యవసాయం, పశుసంవర్ధక రంగాలపై ఎక్కువ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో మల్లె సాగును ప్రోత్సహించాలని సూచించారు. నీటి వసతి ఉన్న ప్రాంతాల్లో టమాటా, ఉల్లిపాయల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఎల్ నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని వర్షాధారిత ప్రాంతాల్లో ఈ పంటలను నివారించాలని సూచించారు. వ్యవసాయ రంగంలో పత్తి, కందులు, శనగలు, మొక్కజొన్న ప్రధాన పంటలుగా ఉన్నాయని తెలిపారు. పశుసంవర్ధక రంగంలో గుడ్ల, మాంస ఉత్పత్తిలో జిల్లా ముందంజలో ఉన్నప్పటికీ, పాల ఉత్పత్తిలో వెనుకబడి ఉన్నామని పేర్కొన్నారు. సెక్స్ సార్టెడ్ సీమెన్ సాంకేతికత ద్వారా పాల ఉత్పత్తిని పెంచే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పరిశ్రమల రంగంలో హోటళ్లు, రవాణా, కమ్యూనికేషన్ సేవల అభివృద్ధి కీలకమని, ఈ రంగాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. పీ4 కార్యక్రమంలో లబ్ధిదారుల కుటుంబ అవసరాలను గుర్తించి, ఉపాధి, నైపుణ్యాలు, గృహాలు, ఇంటర్నెట్ వంటి అంశాల్లో సహకారం అందించడం ద్వారా తలసరి ఆదాయం పెంచాలని సూచించారు. మార్గదర్శకులను గుర్తించడంలో వేగం పెంచాలని, ప్రజా ప్రతినిధులతో సమన్వయం అవసరమని తెలిపారు. మార్చి 30న జిల్లా స్థాయిలో బడ్జెట్ అవుట్‌రీచ్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి పీ4 కార్యక్రమం ప్రారంభానికి అనుగుణంగా జిల్లా కార్యక్రమాన్ని మధ్యాహ్నం 2:30 గంటలకు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# వరుస ప్రమాదాలపై.. పోలీసుల కఠిన చర్యలు



**కర్నూలు అర్బన్ మార్చి 28 ప్రభాతవార్త :** కర్నూలు నేషనల్ హైవే 44పై వరుసగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు, మరణాలు నగర ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. అధిక ట్రాఫిక్, భారీ సంఖ్యలో వాహనాల రాకపోకలు, ముఖ్యంగా రాత్రి సమయంలో రోడ్లపై ఎవరూ ఉండరనే భావనతో డ్రైవర్లు పరిమితికి మించిన వేగంతో ప్రయాణించడం ప్రమాదాలకు ప్రధాన కారణంగా మారుతోంది. అలాంటి తరుణంలోనే అర్ధరాత్రి గంట వ్యవధిలో ముగ్గురు యాక్సిడెంట్ ద్వారా చనిపోవడం తెలిసిన విషయమే, మళ్లీ నాలుగు రోజులు గడవక ముందే ఆ పరిసర ప్రాంతాల్లోనే ఇంకొక యాక్సిడెంట్ జరగడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. అయితే ప్రధానంగా ఒక విషయాన్ని గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వాహనాలు ఫ్లైఓవర్ బ్రిడ్జిలు దిగేటప్పుడు వేగం మరింత పుంజుకుని రావటం, రోడ్డుమీద వెళ్తున్న ఎక్కువ శాతం టూ వీలర్ల పై ఈ ప్రమాదాలు జరుగుతున్నట్లు రికార్డులు చెబుతున్నాయి. మరి వీటిని ఎంతైనా కంట్రోల్ చేయాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా సంతోష్ నగర్ నుంచి గుత్తి వైపు వెళ్లే మార్గంలో ఎక్కువగా ప్రమాదాలు చోటుచేసుకుంటుండటంతో ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పోలీసు అధికారులు అప్రమత్తమై ప్రత్యేక చర్యలు చేపట్టారు. కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు, ఎస్డీపీఓ బాబు ప్రసాద్ పర్యవేక్షణలో సంతోష్‌నగర్ నుండి గుత్తి పెట్రోల్ బంక్ వరకు నేషనల్ హైవే44 రహదారిపై వాహనాల తనిఖీలు నిర్వహించారు. వాహనాల వేగాన్ని నియంత్రించే దిశగా చర్యలు తీసుకుంటూ డ్రైవర్లకు సూచనలు ఇచ్చారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్ పాల్గొని, రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ఈ చర్యలు కొనసాగుతాయని పోలీసులు తెలిపారు.

# స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహణ



**కర్నూలు హాస్పిటల్ మార్చి 28 ప్రభాతవార్త :** కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో స్వర్ణాంధ్ర కార్యక్రమంఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా, ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నేడు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ నెల థీమ్ "జీరో వేస్ట్ ఇన్‌స్టిట్యూషన్స్" పై దృష్టి సారిస్తూ అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా క్యాజువల్టీ విభాగం నుండి గైనెక్ వార్డు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఆసుపత్రి సిబ్బంది, నర్సింగ్ విద్యార్థులు బ్యానర్లు ప్రదర్శిస్తూ "మన చెత్త – మన బాధ్యత" అనే నినాదాలతో రోగులు, వారి సహాయకుల్లో పరిశుభ్రతపై చైతన్యం కల్పించారు. ర్యాలీ అనంతరం గైనెక్ వార్డు ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. అలాగే ఎమర్జెన్సీ వార్డు వద్ద తడి చెత్త, పొడి చెత్త, బయోమెడికల్ వ్యర్థాలను వేర్వేరు డబ్బాల్లో వేయాల్సిన అవసరాన్ని సిబ్బంది ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అధికారులు, నర్సింగ్ సిబ్బంది, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పన్ను చెల్లింపు కౌంటర్ల పని వేళలు పొడిగింపు

**– ఉత్తర్వులు జారీచేసిన కమిషనర్ పి విశ్వనాథ్**



**కర్నూలు మున్సిపల్, మార్చి 28, ప్రభాతవార్తః** ఆస్తి పన్నువసూళ్ళను వేగవంతం చేసి పన్నుదారులకు అనేక వెసులుబాటు కల్పిడంపై నగర పాలక సంస్థ ప్రత్యేక దృష్టి సారించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియడానికి కేవలం రెండురోజులు మాత్రమే మిగిలి ఉండడంతో పన్నుదారులు రద్దీని దృష్టిలో వుంచుకొని పన్ను వసూలు కేంద్రాల పనివేళలను ఉదయం 7 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు పొడిగిస్తు ఉత్తర్వులు జారీచేశారు. కౌంటర్ల వద్దకు వచ్చే ప్రజలు పన్ను చెల్లింపు ప్రక్రియ పూర్తియ్యే వరకు సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు. ఇందుకోసం అధికారులను షిఫ్ట్‌ల వారిగా విధుల్లో నియమించారు. ఆస్తి పన్నుపై అమలులో ఉన్న 50 శాతం వడ్డీ రాయితీని పన్నుదారులు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు. పొడిగింపు పనివేళలు వెంకరమణ కాలనీ నగరపాలక కార్యాలయం పన్ను వసూలు కేంద్రంతో పాటు దండిగేరి, పెద్దపడఖాప 20, 21 సచివాలయాలు, కెఎంసి పాత కార్యాలయం, బి క్యాంపు ఆరోరా నగర్, 56, 57వ సచివాలయాలు, గురురాఘవేంద్రనగర్, రాజీవ్ గృహకల్ప 92, 93 సచివాలయాలు, కల్లూరు వార్డు కార్యాలయం 84, 85 సచివాలయాలు, లక్ష్మీనగర్, జేఎన్ఆర్ నగర్ 61,62వ సచివాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలో అమల్లో ఉంటాయని కమిషనర్ తెలిపారు.

# శ్రీ ఉమామహేశ్వర స్వామి దర్శనానికి ఎస్పీ విక్రాంత్ పాటిల్



**బనగానపల్లె, మార్చి 28 ప్రభాతవార్త:** మండలంలోని యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయాన్ని కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ।శిశీ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఎస్పీ ఆలయానికి చేరుకున్న వెంటనే ఆలయ ఈఓ పాండురంగారెడ్డి, చైర్మన్ బండి మోలీశ్వర రెడ్డి ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీకి స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేసి వేదాశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు మహేష్ శర్మ, సత్యనారాయణ శర్మ, రాఘవేంద్ర శర్మ, దేవేంద్ర శర్మ, ప్రవీణ్ శర్మతో పాటు ఆలయ సిబ్బంది, రమేష్ ప్రసాద్, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# శూన్య వ్యర్థ జీవనశైలి ఆరోగ్యకరమైన భవిష్యత్‌కుదారి

**: ప్రిన్సిపాల్ డా. ఎస్. లలిత**

**బనగానపల్లె, మార్చి 28 ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛాంధ్ర–స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని మూలస్థాయి వ్యర్థాల వర్గీకరణ మరియు శూన్య వ్యర్థ జీవనశైలి" అనే అంశంపై కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. లలిత అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి కుటుంబం ఇంటి నుంచే తడి, ఎండు వ్యర్థాలను వేరు చేయడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా ఆహార వ్యర్థాలను తగ్గించడం, ఒకసారి వినియోగించే ప్లాస్టిక్‌ను నివారించడం, పునర్వినియోగ సంచుల వినియోగాన్ని ప్రోత్సహించడం వంటి అలవాట్లను ప్రతి ఒక్కరూ అలవరచుకోవాలని పిలుపునిచ్చారు.

# బండలాగుడు పోటీలతో రైతుల్లో నూతనోత్సాహం: బిసి రాజారెడ్డి



**బనగానపల్లె, మార్చి 28 ప్రభాతవార్త:** బండలాగుడు పోటీల నిర్వహణ ద్వారా రైతుల్లో నూతనోత్సాహం, ఐకమత్యం పెంపొందుతాయని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి అన్నారు. మండలంలోని పసుపల గ్రామంలో నిర్వహించిన శ్రీరామనవమి ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పసుపల గ్రామానికి చేరుకున్న బిసి రాజారెడ్డికి టీడీపీ నాయకులు భూషన్న, బాలనాయుడు, షేక్షావలి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీరామనవమి సందర్భంగా ఏర్పాటు చేసిన బండలాగుడు పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రామాల్లో రైతు సంబరాలు నిర్వహించడం వల్ల రైతుల్లో ఉత్సాహం పెరగడమే కాకుండా ఐకమత్యం బలపడుతుందని తెలిపారు. బండలాగుడు పోటీలు వృషభరాజముల పౌరుషానికి ప్రతీకగా నిలుస్తాయని చెప్పారు. రాయలసీమ ప్రాంతంలో ఈ పోటీలకు ప్రత్యేక స్థానం ఉందని, రైతులు, గ్రామీణ ప్రజలు వీటిని ఆసక్తిగా వీక్షిస్తారని పేర్కొన్నారు. మొత్తం 17 ఎడ్ల జతలు పాల్గొన్న ఈ పోటీల్లో హోరాహోరీగా పోటీలు సాగాయి. విజేతలకు మొదటి బహుమతిగా రూ.50,000, రెండో బహుమతి రూ.40,000, మూడో బహుమతి రూ.30,000, నాలుగో బహుమతి రూ.20,000, ఐదో బహుమతి రూ.10,000 చొప్పున అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శ్రీరామనవమి సందర్భంగా పోటీలను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను బిసి రాజారెడ్డి అభినందించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మద్యం జోలికి వెళ్లి.. జీవితాలను నాశనం చేసుకోవద్దు

**– పత్తికొండ డీఎస్పీ వెంకటరామయ్య**

**– హొళగుందలో కార్డెన్ సెర్చ్**



**హొళగుంద, మార్చి 28, ప్రభాతవార్త;** మద్యం, మత్తు వ్యసనాల జోలికెళ్ళి ఎవరూ జీవితలను నాశనం చేసుకోరాదని పత్తికొండ డీఎస్పీ వెంకటరామయ్య పేర్కొన్నారు. శనివారం ఉదయం హొళగుందలో డీఎస్పీ ఆధ్వర్యంలో ఆలూరు, పత్తికొండ, దేవనకొండ సీఐలు రవిశంకర్‌రెడ్డి, వేణుగోఆపల్, జయన్న, పులిశేఖర్, హొళగుంద ఎస్ఐ దిలీప్‌కుమార్‌తో పాటు ఆరుగురు ఎస్ఐలతో కలిసి మొత్తం 64 మంది పోలీసు సిబ్బంది ఆపరేషన్ వజ్ర పహార్ కార్యక్రమంలో భాగంగా కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. శనివారం తెల్లవారుజామున గ్రామంలోని ప్రధాన కూడళ్లు, ఇతర అన్ని మార్గాల్లో వాహనాల తనిఖీలు చేపట్టారు. అలాగే అనుమానస్పద ఇళ్లల్లో కూడా తనిఖీలు చేశారు. అనంతరం ఒళగుంద బస్టాండులో గంజాయి, మాదకద్రవ్యాలు, గ్యాంబ్లింగ్, సైబర్ నేరాలు, మహిళపై అఘాయిత్యాలు, బాల్యవివాహాలు, బాల కార్మికులు, రోడ్డు ప్రమాదాలు తదితర వాటిపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించి వారితో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో విలేకరులతో డీఎస్పీ మాట్లాడుతూ గంజాయి, ఇతర డ్రగ్స్ సేవించే సంస్కృతి నేడు గ్రామాలకు పాకుతుందని, ప్రధానంగా శత్రు దేశాలు యువతకు మత్తుకు అలవాటు చేసి దేశాభివృద్ధిని కుంటుపడేలా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇలాంటి మత్తు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. అలాగే గ్రామంలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పనులు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎహచ్చరించారు. అలాంటి వాటికి పాల్పడకుండా యువకులు, పెద్దలు అభివృద్ధి వైపు నడవాలన్నారు. మత్తుకు బానిసలవుతున్న వారి వివరాలను అందిస్తే గోప్యంగా ఉంచి కౌన్సెలింగ్ ద్వారా అలవాటుకు దూరం చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. తమ పిల్లలను దుర అలవాట్లకు బానిసలు కాకుండా చూసుకోవాలన్నారు. బాల్యవివాహాలు చేయొద్దని, రోడ్డు ప్రమాదాలు జరగకుండా హెల్మెట్‌లు ధరించడం, ఇతర జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గంజాయి సాగు చేసినా, క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడినా, ఇతర నేరాలకు పాల్పడినా కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు.

# వంట గ్యాస్ సమస్యలపై.. కాంగ్రెస్ నిరసన

**– పెంచిన ధరలు తగ్గించాలని డిమాండ్**




**ఎమ్మిగనూరు టౌన్, మార్చి 28, ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణంలో ఎల్‌పీజీ గ్యాస్ సరఫరా లోపాలు, పెరుగుతున్న ధరలపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు చేరుకుని నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు గ్యాస్ సిలిండర్ల కొరత, సమయానికి సరఫరా లేకపోవడం, అధిక ధరలకు విక్రయం వంటి సమస్యలను ప్రస్తావిస్తూ ప్రభుత్వ విధానాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చేతుల్లో ప్లకార్డులు, బ్యానర్లు పట్టుకుని గ్యాస్ ధరలు తగ్గించాలి, ప్రజలకు సరఫరా సక్రమంగా చేయాలి అంటూ నినాదాలు చేశారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పేద మరియు మధ్యతరగతి కుటుంబాలు గ్యాస్ ధరల పెరుగుదలతో తీవ్రంగా నష్టపోతున్నారని, కొన్ని చోట్ల బ్లాక్ మార్కెటింగ్ జరుగుతోందని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి గ్యాస్ సరఫరాను సక్రమంగా నిర్వహించడంతో పాటు ధరలపై నియంత్రణ తీసుకురావాలని డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ కు వినతిపత్రం అందజేసి, గ్యాస్ సరఫరాను క్రమబద్ధీకరించాలని, బ్లాక్ మార్కెట్‌ను అరికట్టి ధరలు తగ్గించాలని ప్రజలకు అందుబాటులో సిలిండర్లు ఉండేలా చూడాలి అని కోరారు. ఈ నిరసనలో స్థానిక కాంగ్రెస్ ఇంచార్జ్ ఖాసీం వలి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు షబ్బీర్ దేశాయ్, వీరేష్ యాదవ్, నందవరం కాంగ్రెస్ నాయకులు నరసప్ప, ఖాసిం, నజీర్, పరమేష్, జైపాల్ తదితర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆస్తి వివాదం కారణంగా.. తల్లిని హత్య చేసిన కుమారుడు అరెస్ట్



**బనగానపల్లె, మార్చి 28 ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మంజునాథ్ రెడ్డి కేసు వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో సీఐ మాట్లాడుతూ అవుకు మండలం, కోట వీధికి చెందిన పోతుల రామాంజనేయులు (24)తన తల్లిదండ్రులతో ఆస్తి విషయంలో తరచుగా గొడవపడుతూ ఉండేవాడు. ఉగాది పండుగ రోజు, ఈనెల 19వ తేదీ ఇంటి రిజిస్ట్రేషన్ తన పేరున చేయాలని తల్లిదండ్రులతో వివాదానికి దిగాడు. ఈ క్రమంలో కోపోద్రిక్తుడైన రామాంజనేయులు ఇంట్లో ఉన్న రాయితో తన తండ్రి తలపై దాడి చేయగా, అతను కిందపడిపోయాడు. అనంతరం అక్కడే ఉన్న కట్టెతో మళ్లీ తలపై దాడి చేశాడు. భర్తను రక్షించడానికి ముందుకు వచ్చిన తల్లి పోతుల లక్ష్మీదేవిని కూడా అదే కట్టెతో తీవ్రంగా కొట్టి గాయపరిచాడు. తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న లక్ష్మీదేవి (50)ఈనెల 22వ తేదీ ఆకాష్ ప్రైవేట్ ఆసుపత్రిలో మృతి చెందారు. దీంతో ఈ కేసును హత్య కేసుగా మార్చి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కేసు నమోదు అనంతరం నిందితుడిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసిన పోలీసులు, ఈనెల 28వ తేదీ శనివారం అవుకు మండలం మెట్టుపల్లి రోడ్డులోని చిన్న చెరువు కట్ట సమీపంలో అతన్ని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నేరాన్ని ఒప్పుకున్నాడని తెలిపారు . రామాంజనేయులు చిన్నప్పటి నుంచే చెడు అలవాట్లకు బానిసై, మద్యం సేవనం మరియు జల్సాలకు అలవాటు పడ్డాడు. అప్పులు చేసి, వాటిని తీర్చడానికి తల్లిదండ్రులను తరచూ డబ్బులు అడిగేవాడు. డబ్బులు ఇవ్వకపోవడంతో పాటు ఆస్తి తన పేరున రాయలేదనే అసంతృప్తితో ఈ దారుణానికి పాల్పడ్డాడు. ఇంతకుముందు కూడా 2023లో రామాపురం గ్రామంలో దొంగతనం కేసులో అతనిపై కేసు నమోదై ఉంది. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు రూరల్ సీఐ మంజునాథ రెడ్డి తెలిపారు. ఈ కేసును త్వరగా ఛేదించినందుకు జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షెరాన్ ।శిశీ, డోన్ డీఎస్పీ శ్రీ పి. శ్రీనివాసులు, బనగానపల్లె రూరల్ సీఐ మంజునాథ్ రెడ్డి, అవుకు ఎస్ఐ అశోక్, సిబ్బంది బి. శివకుమార్, ఎ. చంద్ర తదితరులను అభినందించారు.

# ఆపరేషన్ వజ్ర పహార్‌లో భాగంగా.. కార్డెన్ సెర్చ్



**– డీఎస్పీ భార్గవి ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ చేపట్టిన పోలీసులు**

**మంత్రాలయం, మార్చి 28, ప్రభాతవార్త;** ఎమ్మిగనూరు సబ్ డివిజన్ పరిధిలోని మంత్రాలయం పోలీస్‌స్టేషన్ పరిధిలోని మంత్రలయం పట్టణంలో ఆపరేషన్ వజ్ర పహార్‌లో భాగంగా విస్తృత స్థాయి కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సబ్ డివిజన్ డీఎస్పీ భార్గవి మేడమ్ ఆధ్వర్యంలో మంత్రాలయం సీఐ రామాంజులు, ఎస్ఐ మల్లికార్జున్, పోలీసు సిబ్బంది కలిసి అనుమానితుల ఇళ్లల్లో సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు అనుమానిత ప్రాంతాలు, అనుమానాస్పద షాపులు, అనుమానాస్పద లాడ్జిలు, అక్రమ మద్యం, గుట్కాలు వంటి అంశాలపై ప్రత్యేక సోదాలు నిర్వహించారు. అనుమానిత వ్యక్తులు, అనుమానాస్పద లాడ్జిలలో తనిఖీ మరియు రౌడీ షీటర్ల ఇళ్లల్లో తనిఖీలు చేసి వారిని విచారణ చేశారు. వీడియోగ్రాఫర్ పర్యవేణలో సోదాలు న్విహించారు. రికార్డులు లేని బైకులను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ భార్గవి పట్టణ ప్రజలు, మహిళలతో మాట్లాడారు. మంత్రాలయం పట్టణలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులకు సహకరించాలని కోరారు. మహిళల భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆలయ చుట్టుపక్కల బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. గంజాయి విక్రయాలు చేస్తున్న వారు స్వచ్ఛందంగా నిలిపివేయాలని, లేదంటే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నాటుసారా తయారీ కేంద్రాలు, బెల్టు షాపులు నిర్వహిస్తున్న వారిపై కూడా చర్యలు తీసుకుంటామన్నారు. మంత్రాలయం ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రశాంత వాతావరణం కల్పించడం పోలీసుల బాధ్యత అని తెలిపారు. భక్తుల రద్దీ అధికంగా ఉండే ప్రాంతం కావడంతో శాంతిభద్రతలకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. పట్టణంలో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే పోలీసులను సంప్రదించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐలు ఇద్దరు, ఎస్ఐలు నలుగురు, మొత్తం 30 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీరాములు దేవాలయంలో ప్రత్యేక పూజలు



**డోన్ మార్చి 28 ప్రభాతవార్త :** డోన్ మండల పరిధిలోని వెంకటనారాయణ పల్లె గ్రామంలో శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని శనివారం శ్రీరామునికి తలంబ్రాలు కార్యక్రమాలు జరుగుతున్నాయని గ్రామ సర్పంచ్ శీలం చంద్రశేఖర్ నాయుడు టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు శైలేంద్ర శ్రీనివాస్ యాదవ్ల మరియు గ్రామ పెద్దలు సమక్షంలో జరుగుతున్న కార్యక్రమానికి గ్రామ ప్రజల పిలుపు మేరకు పట్టణ సీఐ ఇంతియాజ్ భాష పట్టణ ఎస్ఐ లు శరత్ కుమార్ రెడ్డి నరేంద్ర కుమారులు పూజల్లో పాల్గొన్నారు మూడు రోజులపాటు జరిగే కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బంధబస్ట్ ఏర్పాటు చేసినట్లు సీఐ తెలిపారు

# నిరాశ్రయుల వసతి గృహానికి ఫ్యాన్లు అందించిన

**: డాక్టర్. శంకర్ శర్మ..**



**కర్నూలు సీటీ మార్చి 28 ప్రభాతవార్త :** ఎండాకాలంలో వృద్ధులు చిన్నారులు తగిన జాగ్రత్తలు పాటించాలని కర్నూలుకు చెందిన ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు శంకర్ శర్మ తెలిపారు. కర్నూలు పట్టణ నిరాశ్రయుల వసతి గృహానికి డాక్టర్. శంకర్ శర్మ ఫ్యాన్లను బహుకరించారు. తల్లిదండ్రులను వృద్ధాప్యంలో వసతి గృహాల్లో వదలడం భాదకరం అన్నారు. వృద్ధాశ్రమంలో ఫ్యాన్ల కొరత ఉందని తన దృష్టికి రావడంతో ఫ్యాన్లను అందజేశానని భవిష్యత్తు లో నిరాశ్రయుల వసతి గృహానికి తన వంతు కృషి చేస్తానని డాక్టర్. శంకర్ శర్మ తెలిపారు. నిరాశ్రయులైన వృద్ధులు, చిన్నారులను చూసుకోవాల్సిన భాద్యత ప్రభుత్వంతో పాటు సమాజం పైన కుడా ఉందన్నారు. మంచి వ్యక్తులు నిరాశ్రయులకు తగినంత సహాయం చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో వసతిగృహం నిర్వాహకురాలు శకుంతల పాల్గొన్నారు.

# ఉరుసు మహోత్సవాలకు ఆహ్వాన పత్రిక అందజేత

**: కాటసాని రామిరెడ్డి, కాటసాని తిరుపాల్ రెడ్డికి ఆహ్వానం**



**బనగానపల్లె, మార్చి 28 ప్రభాతవార్త:** వైయస్సార్ కడప జిల్లా కమలాపురంలో నిర్వహించనున్న దర్గా ఎ గఫ్ఫారియా ఉరుసు మహోత్సవాలు ఏప్రిల్ 1వ తేదీ నుండి ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా ఉరుసు మహోత్సవ ఆహ్వాన పత్రికలను బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, అవుకు మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డికి అందజేశారు. పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహంలో జరిగిన కార్యక్రమంలో షేక్ ఫయాజ్ గఫారి ఈ ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఉరుసు మహోత్సవాలను భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ ఉరుసు ఉత్సవాలు కమలాపురంలో భక్తి శ్రద్ధల మధ్యనిర్వహించబడనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభించిన మాండ్ర

**జూపాడుబంగ్లా, మార్చి 28, ప్రభాతవార్త :** జూపాడుబంగ్లా మండలం తూడిచెర్ల గ్రామంలో శ్రీరామ నవమి పండుగా సందర్భంగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను టిడిపి సీనియర్ నాయకులు, మార్కెట్‌యార్డు డైరెక్టర్ మాండ్ర సురేంద్ర నాదజరెడ్డిశనివారం ప్రాంభించారు. ముందుగా ఆయన టాస్ వేసి క్రీడలను ప్రారంభించారు. అనంతరం ఆయన క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమమంలో సిఐ సుబ్రమణ్యం, ఎస్ఐ మల్లికార్జున, సర్పంచ్ బాల మద్దిలేట్టి, నాయకులు దొడ్డా సుదాకర్, బాలక ృష్ణుడు, నరసింహుడు, పద్మనాభయ్య, తెలుగు లక్ష్మయ్య, హనుమంతు, సాయిబాబా, జనసేన ప్రదీఫ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

